
ఆదివారం 3 డిసెంబర్ 2023

https://www.telugudesam.org



# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**Voice of the leader**

మనం ధర్మాన్ని పరిరక్షిస్తే ధర్మం మనల్ని కాపాడుతుంది. ప్రపంచలో తెలుగుజాతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. నేడు 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలు నేడు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేను కష్టకాలంలో ఉన్న ప్పుడు ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రజలే కాకుండా, దేశ విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజానీకం మద్దతుగా నిలిచారు. న్యాయం కోసం ధర్మం కోసం ప్రజలు పోరాడారు. ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారు. నాకోసం వారు నమ్ముకున్న దేవుళ్లను ప్రార్థించారు. ఎంతోమంది ఇప్పటికీ ప్రార్థనలు చేస్తూనే ఉన్నారు. – నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం**

**చైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2964.4** కి.మీ.

2-12-2023 నడిచిన దూరం: **19.8** కి.మీ.



## దుష్టశక్తుల కుట్రలు ప్రతిఘటిస్తూ ముందుకెళ్తా

**ధర్మాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది: చంద్రబాబు**

**రాష్ట్రానికి పూర్వవైభవం తెచ్చే శక్తి ఇవ్వాలని దుర్గమ్మను వేడుకున్నానన్న టీడీపీ అధినేత**

అమరావతి: మనం ధర్మాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. శనివారం సతీమణి భువనేశ్వరితో కలిసి ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తొలుత వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నాను. తరువాత శక్తి స్వరూపిణి దుర్గమ్మ తల్లిని దర్శించుకున్నాను. ధర్మాన్ని పరిరక్షించమని, దుష్టుల్ని శిక్షించమని దుర్గమ్మ తల్లిని కోరుకున్నాను. తెలుగు జాతి అభివృద్ధి కోసం 45 ఏళ్ల నుంచి కష్టపడుతున్నా. దుష్ట శక్తులు ఎన్ని కుట్రలు పన్నినా వాటిని ప్రతిఘటిస్తూ ముందుకెళ్తా.

- మిగతా 2లో..

### నేడు సింహాచలం అప్పన్న దర్శనానికి చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆదివారం సింహాచలం అప్పన్న దర్శనానికి వెళతారు. ఉదయం 11 గంటలకు గన్నవరం నుంచి విమానం లో వైజాగ్ వెళ్తారు. 12.30 గంటలకు సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి దర్శనం చేసుకుని అక్కడి నుంచి హైదరాబాద్ వెళ్తారు.

# హామీలు 443.. పరిష్కారమైనది 123

**ముఖ్యమంత్రి హామీల అమలు దుస్థితిని వెల్లడించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

- ముఖ్యమంత్రిగా ఇచ్చిన హామీల్లో పరిష్కారమైనవి 28% మాత్రమే
- ఇంకా పరిశీలనలోనే ఉన్నవి 51%
- ఏ మాత్రం ముందుకు కదలనివి 16%
- ఎట్టి సమాచారం లేనివి 5%
- వెల్లడించిన ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి
- ఐదు రోజులైనా స్పందించక అంగీకరించిన ముఖ్యమంత్రి

2



## ఎమ్మెల్యేలా.. రాబందులా?

**- మండిపడ్డ అచ్చెన్నాయుడు**

- ప్రజలను పీక్కుతింటున్న ప్రజాప్రతినిధులు
- లంచం అడగటం నేరం, కానీ ఎమ్మెల్యేలు అడిగితే మాత్రం ధర్మం.. ఇదే వైసీపీ ప్రభుత్వ తీరు
- భూ వివాదంలో రూ 16 లక్షలు డిమాండ్ చేసిన ఎమ్మెల్యే గోపిరెడ్డిని బర్తరఫ్ చేయాలి

3

## 5 రాష్ట్రాల్లో రాజులెవరు?

- తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్‌ల్లో ప్రభుత్వ ఏర్పాటు అవకాశాలపై స్పష్టతనిచ్చిన ఎగ్జిట్ పోల్స్
- మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో గట్టి పోటీ సంకేతాలు
- మిజోరాం లో హంగ్
- ఇంకా కొనసాగుతున్న ఆసక్తి
- ఊహించని ఫలితాలేమైనా వస్తాయా?
- ఓట్ల లెక్కింపు నేడే

3

రాజకీయ లబ్ధి కోసమే

**నీటి చిచ్చు: ధూళిపాళ్ల**

7

**రాష్ట్రానికి తుపాను ముప్పు**

నేటి నుంచి మూడు రోజులు భారీ వర్షాలు

8

**ఫారం-7 అప్లికేషన్లు గంపగుత్తగా తీసుకోవడానికి వీల్లేదని ఈసీ ఆదేశించింది: పయ్యావుల**

8

**పోలీసులను అడ్డు పెట్టుకుని నన్ను చంపేందుకు కుట్ర: బీటెక్ రవి**

8

పిఠాపురంలో యువగళం పాదయాత్రకు..

# పోటెత్తిన జనసంద్రం

- పట్టణ వీధుల్లో టీడీపీ-జనసేన కార్యకర్తల కోలాహలం
- శీలంవారిపాకలు సెంటర్‌లో నేడు దళిత గళం పేరుతో సభ

4







గుంటూరు ఉమెన్స్ కాలేజ్‌కు చెందిన విద్యార్థినులను టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పలకరించారు. దుర్గమ్మ దర్శనం అనంతరం చంద్రబాబు ఉండవల్లి నివాసానికి వెళుతుండగా... దారిలో కొండవీటి వాగు లిఫ్ట్ వద్ద స్టూడెంట్స్ కనిపించారు. దీంతో కారు ఆపి చంద్రబాబు వారిని పలకరించారు. ఎక్కడ నుంచి వచ్చారు అని అడిగారు. తాము బీఈడీ విద్యార్థులమని, స్టడీ టూర్ కోసం గుంటూరు నుంచి వచ్చామని వారు చెప్పారు. ఈ సందర్భంగా చంద్రబాబు గారితో విద్యార్థినులు ఫోటోలు దిగారు.

# దుష్టశక్తుల కుట్రలు ప్రతిఘటిస్తూ ముందుకెళ్తా

## ధర్మాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుంది: చంద్రబాబు



(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచంలో తెలుగుజాతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది.నేడు 5కోట్ల మంది రాష్ట్ర ప్రజలు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. నేను కష్టకాలంలో ఉన్న ప్పుడు ఒక్క ఆంధ్రప్రదేశ్ ప్రజలే కాకుండా, దేశ విదేశాల్లో ఉన్న తెలుగుప్రజానీకం మద్దతుగా నిలిచారు. న్యాయం కోసం, ధర్మం కోసం ప్రజలు పోరాడారు. ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారు. నా కోసం వారు నమ్ముకున్న దేవుళ్లను ప్రార్థించారు. ఎంతోమంది ఇప్పటికీ ప్రార్థన లు చేస్తూనే ఉన్నారు. అన్ని దేవుళ్ల అనుగ్రహంతో నేడు న్యాయం జరుగుతోంది. నాకు మద్దతు తెలిపిన అందరికీ ధన్యవాదాలు చెపుతున్నా.మానవ సంకల్పానికి దైవ సంకల్పం, ఆశీస్సులు ఉండాలి. అందుకే భవి ష్యత్‌లో చేయబోయే కార్యక్రమాలు విజయవంతం చేయాలని ప్రార్థించేందుకు వచ్చాను. తెలుగు ప్రజ లకు మళ్లీ సేవ చేసే భాగ్యం కల్పించమని దేవుళ్ల ను ప్రార్థిస్తున్నాను. తెలుగు ప్రజానీకానికి సేవచేసి రాష్ట్రానికి పూర్వవైభవం తెచ్చే శక్తి ప్రసాదించాలని కనకదుర్గమ్మను వేడుకున్నట్లు తెలిపారు. తెలుగు ప్రజలు సిరిసంపదలతో ఆనందంగా జీవించేందుకు వారికి సేవచేసే అవకాశం అమ్మవారు ప్రసా దిస్తారని నమ్ముతున్నాన్నారు. సింహాచలం అప్పన్న, శ్రీశైలం మల్లన్న దర్శనం తర్వాత చర్చిలు, దర్గాల కు కూడా వెళతాను. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుంది. అధర్మం ముందు కొచ్చి ఇష్టానుసారం చేస్తే అందరి బతుకులు అత లాకుతలం అవుతాయి. రాష్ట్ర భవిష్యత్ అంధకార మవుతుంది. దీన్ని ప్రజలుగమనించాలి.అధికారులు కూడా ధర్మంగా నడుచుకోవాలి అని చంద్ర బాబునాయుడు అన్నారు.

సతీమణి భువనేశ్వరితో కలిసి అమ్మవారి దర్శనానికి వచ్చిన చంద్రబాబుకు ఆలయ ముఖ ద్వారం వద్ద మేళతాళాలతో బాబు దంపతులకు వేదపండితులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి ప్రసాదం, చిత్రపటం అందజేశారు. దుర్గమ్మ ఆలయానికి వచ్చిన చంద్రబాబుకు ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్సీలు అశోక్ బాబు, పంచుమర్తి అనురాధ, మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొండా ఉమా, మాజీ ఎంపీ మాగంటి బాబు, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, పార్టీ నేతలు యార్లగడ్డ వెంకట్రావు, కేశినేని చిన్ని, జనసేన నేత పోతిన మహేష్, తదితరులు స్వాగతం పలికారు.



# హామీలు 443.. పరిష్కారమైనది 123

## ముఖ్యమంత్రి హామీల అమలు దుస్థితిని వెల్లడించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

జగన్‌రెడ్డి రెండు రకాల హామీలిచ్చారు. 2019 శాసనసభ ఎన్నికలకు ముందు ఇచ్చినవి.. అధికారం లోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఇచ్చినవి.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 98% అధి కారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే అమలు చేశామని చెప్పి, తరువాత క్రమేణా పెంచుకుంటూ పోతూ 99శాతానికి పైగా అమలు చేశామని జగన్ రెడ్డి దాదాపు సంవత్సరంగా ఊదరగొడుతున్నారు. పట్ట పగలే ముఖ్యమంత్రి చెబుతున్న ఈ పచ్చి అబద్దాలతో ప్రజలు విస్తుపోతున్నారు. కొన్ని ప్రధానమైన హామీలు.. సీపీఎస్ రద్దు, మద్యపాన నిషేదం, పోలవరంతోపాటు ఇతర సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, డీఎస్సీ నియామకాలు, పోలీసుల భర్తీ తో పాటు పలు ఇతర మామీలకు సంబంధించి ఒక్క అడుగు ముందుకు వేయకపోయినా దాదాపు అన్ని హామీలను అమలు చేశామని చెప్పే సాహసం ఎటువంటి నైతిక విలువలు లేని జగన్ రెడ్డి లాంటివారు మాత్రమే చేయగలరు. సీపీఎస్ రద్దు హామీ అవగాహన లేకుండా ఇచ్చాము.. ఇప్పుడు దాన్ని అమలు చేయలేమని అవలీలగా మాట తప్పి మడమ తిప్పటం, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో ముఖ్యమంత్రి ఘోర వైఫల్యాన్ని స్పష్టం చేసింది. నవరత్నాల కింద జగన్ రెడ్డి ఇచ్చిన మొత్తం 41 హామీల్లో.. ఆయన చెప్పిన మేరకు అమలు చేసింది కేవలం ఒకటంటే ఒకటేనని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ మీడియా సమావేశంలో ఇదివరకే వెల్లడించింది. ఇచ్చిన హామీల అమలు పట్ల జగన్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని చెప్పే మొదటి అధ్యాయం ఇది.

### వైఫల్యాల రెండో అధ్యాయం

ఇక రెండో అధ్యాయం.. అధికారంలోకి వచ్చాక జగన్ రెడ్డి ఇచ్చిన 443 హామీల అమలులోని వైఫల్యానికి సంబంధించింది. దీన్ని వెల్లడించింది సాక్ష్యాత్తు జగన్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. ఎస్. జవహర్ రెడ్డి. గత నెల 28 (గురువారం) న ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ఇచ్చిన పలు హామీల అమలుపై జవహర్ రెడ్డి ఉన్నతాధికారులతో ఒక సమీక్ష చేశారు. ఆ సమావేశంలో ఆయన వెల్లడించిన సారాంశం విస్తుగొలిపేలా ఉంది.

### జవహర్ రెడ్డి తెలిసిన వాస్తవాలు

ముఖ్యమంత్రి అయ్యాక వివిధ సందర్భాల్లో , వివిధ విషయాలపై జగన్ రెడ్డి మొత్తం 443 హామీలు ఇవ్వగా అందులో ఇప్పటికి 123హామీలు(28% మాత్రమే) పరిష్కరింపబడ్డాయి. 224హామీలు (51%) వివిధ శాఖాధిపతుల స్థాయిలో ప్రోగ్రెస్‌తలో ఉన్నాయి. ఆర్థిక అంశాలకు సంబంధించి మరో 72 హామీలు (16%) ఆ శాఖ వద్ద పెండింగ్ లో ఉన్నాయి. 24 అంశాలకు (5%) కు సంబంధించి ఎటువంటి సమాచారం లేదు.

ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్, జల వనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, రవాణా, రోడ్లు మరియు భవనాల కార్యదర్శి ప్రద్యుమ్న , ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ముత్యాలరాజు, భరత్ గుప్త,



గృహ నిర్మాణ సంస్థ ఎండి లక్ష్మీశా మరియు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి వెల్లడించినపై వాస్తవాలను ఒక ప్రముఖ తెలుగుదినపత్రిక 5 రోజుల క్రితమే ప్రచురించింది. ఈవార్త అవాస్తవమై రాష్ట్ర ప్రభుత్వానికి నష్టం కలిగించేదైతే జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే స్పందించి ఉండేది. అలా చేయలేదు కనుక జవహర్ రెడ్డి వెల్లడించిన వివరాలువాస్తవమేనని,వాటివల్ల ప్రభుత్వానికి ఎట్టి ఇబ్బందిలేదని జగన్‌రెడ్డి ప్రభుత్వం అంగీకరించినట్లు భావించటంలో తప్పేమీ ఉండదు.

### పలు ప్రశ్నలు

హామీలను పరిష్కరించటమంటే వాటిని అమలు చేసినట్లా లేక ఆయా హామీల అమలుకు అవసరమైన ప్రభుత్వ నిర్ణయాలు తీసుకున్నట్లా? మరికొన్ని హామీలు వివిధ శాఖాధిపతుల స్థాయిలో ప్రోగ్రెస్ లోనూ, పెండింగ్ లోనూ ఉన్నాయంటే అమలుకు అవసరమైన ప్రభుత్వ నిర్ణయాలు ఇంకా తీసుకున్నట్లా ..లేదా? అంటే.. వాటి అమలు ఇంకా ప్రారంభం కాలేదనేకదా!

ఏదేమైనా.. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన జిల్లాల పర్యటన సందర్భంగా, వివిధ బహిరంగ సభల్లోనూ, వివిధ ప్రజా ప్రతినిధులు లేఖల్లో చేసిన డిమాండ్లకు సంబంధించి ఇచ్చిన మొత్తం 443 హామీల్లో పూర్తిగా పరిష్కారమైనవి కేవలం 123 హామీలు మాత్రమేనని జగన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి స్పష్టంగా వెల్లడించినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదు.

జగన్ ప్రభుత్వం అతి విస్తారమైన ప్రచార యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకుంది. ప్రభుత్వం గురించి వచ్చే వార్తలను.. ముఖ్యంగా ప్రతికూల వార్తలను ప్రచార శాఖ అధికారులు సంబంధిత అధికారుల ద్వారా ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి, సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శుల దృష్టికి తీసుకొచ్చి తగు విధంగా స్పందిస్తారు. హామీల అమలు సమీక్షా సమావేశంలో జవహర్ రెడ్డి వెల్లడించిన విషయాలపై ఎటువంటి స్పందన ఇంతవరకు రాలేదు.

ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి ఇచ్చిన 443 హామీల్లో ఇప్పటివరకు కేవలం 123 మాత్రమే పరిష్కారమైతే.. తక్కిన 320 హామీల పరిష్కారం, అమలు జరిగేదెప్పుడు? సమాధానం చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రికి లేదా? ఇచ్చిన మాటకు ఎట్టి విలువా లేదని ఇప్పటికే స్పష్టం చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నుంచి స్పందన అశించడం అత్యాశేనా?

చైతన్యరథం

# యువగళం-జనవాణి

## 215వ రోజు




**2-12-2023**

**యండపల్లి జంక్షన్, పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం, కాకినాడ జిల్లా.**

**పాలకులే కబ్జాదారులుగా మారితే ప్రజల ఆస్తులకు దిక్కెవరు?!**

ఈరోజు కాకినాడ రూరల్ తిమ్మాపురం నుంచి పాదయాత్ర ప్రారంభించి చిత్రాడ వద్ద పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోకి అడుగుపెట్టాను. దారిపొడవునా ప్రజలు చెబుతున్నకష్టాలు వింటుంటే వైసిపి రాక్షసపాలనతో వారు ఎంతలా ఇబ్బందులు పడుతున్నారో అర్థమైంది. పిఠాపురం 9వ వార్డుకు చెందిన అప్పన్న మాట్లాడుతూ... మా వార్డులో ఇందిరా నగర్ పబ్లిక్ మరుగుదొడ్లను వైసీపీ నేతలు కూల్చేసి, ఆ స్థలాన్ని ఆక్రమించారు. 6వ వార్డు పోస్టాఫీసు దగ్గర ఉన్న రూ.కోటి విలువచేసే స్థలాన్ని కూడా వైసీపీ నేతలు కబ్జా చేశారు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని వాపోయాడు. తాటిపర్తి గ్రామానికి చెందిన లింగం నాగలక్ష్మి తమ ఆవేదనను చెబుతూ... మా గ్రామంలోని కోదండరామ చెరువులో ఎమ్మెల్యే అనుచరులు దాసం వెంకటేష్, సతీష్ పగలు, రాత్రి తేడాలేకుండా అక్రమంగా మట్టిని తవ్వడంతో భారీ గోతులు ఏర్పడ్డాయి. గేదెలు కడగడానికి నా భర్త చెరువులోకి దిగి ఆ గుంతల్లో ఇరుక్కుపోయి చనిపోయాడని కన్నీళ్ల పర్యంతమైంది. పిఠాపురం సమీపంలోని నరసింగపురం గ్రామానికి చెందిన రాముడు లీలాకృష్ణ తమ గోడు విన్నిస్తూ... మా జిరాయితీ భూమిలో వైసిపి నేతలు గ్రావెల్ పోసి ప్రహరీగోడ కూడా కట్టనీయకుండా అడ్డుకున్నారు. అదేమని అడిగితే అది పంచాయితీ భూమి అంటూ నాపైన, నా భార్యపైన దాడిచేసి, తిరిగి మాపైనే ఎదురుకేసు పెట్టారని ఆవేదన చెందాడు. రాష్ట్రంలో గత నాలుగున్నరేళ్లుగా తాలిబాన్ తరహా పరిపాలన కొనసాగుతోంది. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అవినీతి, దోపిడీ, కబ్జాలను వ్యవస్థీకృతం చేయడంతో వైసిపి నేతలు దోపిడీ దొంగల్లా తయారై అడ్డగోలుగా దోచుకుంటున్నారు. మరికొద్ది రోజుల్లో చంద్రబాబు నేతృత్వంలో రాబోయే ప్రజాప్రభుత్వం కబ్జాకోరులు, దోపిడీదారులపై ఉక్కుపాదం మోపుతుంది.

మార్గమధ్యలో చిత్రాడ గ్రామప్రజలు తమసమస్యను తెలియజేస్తూ...మాగ్రామంలో రెండేళ్లక్రితం సెంటు పట్టాభూములు ఇచ్చారు.గ్రామానికి దూరంగా పక్కనున్న నరసింగపురం గ్రామానికి దగ్గర్లో ఇచ్చారు. గ్రామానికి దూరంగా ఉండడంతో మేం ఎవరూ అక్కడికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది.ఒక్కరు కూడా ప్రభుత్వం ఇచ్చిన సెంటుపట్టాల్లో ఇళ్లు కట్టుకోలేదని చెప్పారు. పిఠాపురం జగ్గయ్యచెరువు కాలనీవాసులు తమ కష్టాలను చెబుతూ... తమ ప్రాంతంలో సుమారు 10వేలమంది జనాభా ఉండగా ఎటువంటి డ్రైనేజిలు నిర్మించలేదు. మురుగునీటి కారణంగా దోమలవల్ల నిత్యం అనారోగ్యానికి గురవుతున్నామని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో స్థానికసంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. జగన్ ప్రభుత్వానికి పన్నుల బాదుడుపై ఉన్న శ్రద్ధ ప్రజలకు మౌలిక సౌకర్యాల కల్పనపై లేదు. కేంద్రం ఇస్తున్ననిధులను సైతం జగన్ దారి మళ్లిస్తుండటంతో గ్రామపంచాయితీలు, మున్సిపాలిటీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి సైతం నిధుల్లేని దుస్థితి నెలకొంది.

పాదయాత్ర దారిలో కొవ్వూరు నియోజకవర్గం చిడిపి గ్రామ సర్పంచ్ పాలడుగు లక్ష్మణరావు నన్ను కలిసి తమ బాధను చెబుతూ... ఈ ఏడాది ఆగస్టులో నా పుట్టినరోజునాడు అనుచరులు ప్రభుత్వ స్థలంలో ఫ్లెక్సీలు ఏర్పాటుచేయడంతో, చెట్లు నరికారని తప్పుడు కేసు బనాయించారు. పంచాయతీ ఖాతాలో పడిన నిధులు రూ.24 లక్షలు ప్రభుత్వం విద్యుత్ బకాయిల కింద జమచేసుకుంది. గోదావరిలో ఉన్న లంకలో మట్టి, ఇసుక వైసీపీ నేతలు ఇష్టారీతిన తవ్వుకుంటున్నారు. అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారు. జగనన్న సురక్ష సందర్భంగా మంత్రి తానేటి వనిత మా గ్రామానికి రాగా, సమస్యలు చెబుతామని వెళ్తే నాపై తప్పుడు కేసుకట్టి జైల్లో పెట్టారని ఆవేదన చెందాడు. చేబ్రోలుకు చెందిన సకుమళ్ల గంగాధర్ మాట్లాడుతూ... గత టిడిపి ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద మా గ్రామానికి చెందిన ఎస్సీ యువకుడు బాలరాజుకు 3 ఎకరాల పొలం ఇచ్చింది. వైసీపీ ప్రభుత్వం రాగానే వైసీపీ నేతలు అధికారులపై వత్తిడిచేసి ఆ భూమిని వెనక్కి లాక్కున్నారు. దీంతో తీవ్ర మనోవేదన చెందిన బాలరాజు గుండెపోటుతో మరణించాడని చెప్పాడు. ఇంతటి అరాచక ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని ఆక్రోశం వ్యక్తంచేశాడు. పిఠాపురంలో బిసి సామాజికవర్గీయులు తమ సమస్యను చెబుతూ... టిడిపి ప్రభుత్వ హయాంలో పిఠాపురంలో బిసి కమ్యూనిటీ హాలు నిర్మాణానికి రూ. 70లక్షలు మంజూరుచేస్తూ కౌన్సిల్ లో తీర్మానం చేయగా, వైసిపి ప్రభుత్వం రాగానే రద్దుచేశారన్నారు. నా ఎస్సీలు, నా బిసిలు అంటూ కపటప్రేమ ఒలకబోసే జగన్ నిజస్వరూపాన్ని ఇప్పటికైనా బిసి, ఎస్సీ సోదరులు తెలుసుకోవాలి. రాబోయే టిడిపి – జనసేన ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలకు అండగా నిలుస్తుందని నేను మాట ఇస్తున్నాను.

Yours
Nara Lokesh

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

| ఇప్పటి వరకు నడిచిన దూరం: | శనివారం నడిచిన దూరం: | 216వ రోజు |
|---|---|---|
| 2964.4 కి.మీ. | 19.8 కి.మీ. | 3-12-2023) పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం |

**ఉదయం**

8.00-యండపల్లి జంక్షన్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
8.30-కొత్తపల్లి నందివిగ్రహం వద్ద నాయీబ్రాహ్మణులతో సమావేశం.
9.15-ఉప్పాడ మెయిన్ సెంటర్‌లో చేనేతలతో సమావేశం.
9.30-అమీనాబాద్ సెంటర్‌లో మత్స్యకారులతో సమావేశం.
11.00 - మూలాపేట సెంటర్‌లో మత్స్యకారులతో భేటీ.
12.15 - పొన్నాడ శీలంవారి పాకలు జంక్షన్‌లో భోజన విరామం.

**సాయంత్రం**

4.00-పొన్నాడ శీలంవారి పాకలుజంక్షన్‌లో దళితగళం సభ.
6.00-పొన్నాడ శీలంవారిపాకలు జంక్షన్ విడిదికేంద్రంలో బస.

# ఎమ్మెల్యేలా.. రాబందులా:

## అచ్చెన్నాయుడు



అమరావతి: ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులే రాబందుల్లా ప్రజలను పీక్కుతినటం మన రాష్ట్రంలోనే చేస్తున్నామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. ఎమ్మెల్యేలు తమ విధులను మరిచిపోయారు.. రాష్ట్రంలోని భూములను గద్దల్లా ఎగరేసుకుపోతున్నారని శనివారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. "లంచం అడగటం నేరం.. కానీ ఎమ్మెల్యేలు అడిగితే ధర్మం" .. ఇదే రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు. తాడేపల్లి సీఎం క్యాంప్ ఆఫీసు వద్ద శనివారం జరిగిన ఘటనే దీనికి నిదర్శనం. తమ గోడును సీఎంకు మొరపెట్టుకునేందుకు రాష్ట్ర ప్రజలకు హక్కు లేదు. భూ వివాద పరిష్కారానికై నరసరావుపేటకు చెందిన కుటుంబం స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని కలువగా అతను రూ.16 లక్షలు డిమాండ్ చేశారంటే రాష్ట్రంలో ఎమ్మెల్యేల పనితీరు ఏ విధంగా ఉందో అర్థమవుతుంది. ఎమ్మెల్యే వేధింపులకు తట్టుకోలేక సీఎంకు చెప్పుకునేందుకు వచ్చిన తమకు న్యాయం జరగదని ఆందోళన చెందిన ఆ కుటుంబం ఆత్మహత్యాయత్నం చేయటం తీవ్రంగా కలిచివేసింది. గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యేగా అనర్హుడు. వెంటనే అతన్ని ఎమ్మెల్యే పదవి నుంచి బర్తరఫ్ చేసి వేధింపుల నుండి ఆ కుటుంబాన్ని రక్షించి రాజ్యాంగాన్ని కాపాడాలని అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు.

# టీటీడీ విజిలెన్సా? వైకాపా వీధి రౌడీలా?

- **కక్షతో ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ స్టూడెంట్ ప్రాణం తీసేశారు**
- **ఇది ఆత్మహత్య కాదు, వైకాపా సైకో పాలన చేసిన హత్య**
- **టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

అమరావతి: ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ విద్యార్థులపై అత్యంత దారుణంగా దాడి చేసినవారు టీటీడీ విజిలెన్స్ సిబ్బందిలా లేరని, వైకాపా వీధిరౌడీల్లా ఉన్నారని, కక్షతోనే ఫస్టియర్ విద్యార్థిని చంపేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. టీటీడీ విజిలెన్స్ సిబ్బంది దాడితో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకి పాల్పడిన విద్యార్థి జితేంద్రకుమార్ ది ఆత్మహత్య కాదని, ఇది ముమ్మాటికీ వైకాపా సర్కారు చేసిన హత్య అని లోకేష్ శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా నేతల అనుచరగణంతో కలిసి విజిలెన్స్ సిబ్బంది హాస్టల్‌లో చేస్తున్న పెత్తనాన్ని ఎదిరించినందుకే జితేంద్ర కుమార్ పై కక్ష కట్టి మరీ అంతం చేశారని ఆరోపించారు. విద్యార్థిపై విజిలెన్స్ సిబ్బంది దాడిచేసి తీవ్రంగా కొడితే కాలేజీ యాజమాన్యం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. టీటీడీ అధికారులు, చైర్మన్, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల యాజమాన్యం విద్యార్థి మృతిపై స్పందించకపోవడం అనుమానాలకి తావిస్తోందన్నారు. టీటీడీ విజిలెన్స్ సిబ్బంది దాడి వల్ల చనిపోయిన జితేంద్రకుమార్ కుటుంబానికి 50 లక్షల రూపాయల పరిహారం చెల్లించాలని, కారకులని కఠినంగా శిక్షించాలని, ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో మితిమీరిన వైకాపా రాజకీయ జోక్యానికి ఫుల్ స్టాప్ పెట్టాలని లోకేష్ డిమాండ్ చేశారు.

## టీటీడీ విజిలెన్స్ సిబ్బంది కొట్టారని..

# మనస్తాపంతో ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ విద్యార్థి ఆత్మహత్య

తిరుపతి: టీడీడీ విజిలెన్స్ సిబ్బంది కొట్టడంతో మనస్తాపానికి గురైన ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు.తిరుపతిలోని ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ హాస్టల్ నిర్వహణలో విజిలెన్స్ సిబ్బంది పెత్తనం ఎక్కువైందనే విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో క్రమశిక్షణ పేరుతో విద్యార్థులపై టీటీడీ విజిలెన్స్ సిబ్బంది శుక్రవారం రాత్రి చేయి చేసుకున్నారు. జితేంద్ర కుమార్ అనే విద్యార్థిని కొట్టారు. తల్లిదండ్రులను తీసుకురావాలని, లేకపోతే హాస్టల్ నుంచి పంపించివేస్తామని హెచ్చరించారు. మనస్తాపంతో జితేంద్ర కుమార్ రైలు పట్టాలపై పడి ఆత్మహత్య చేసుకున్నాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. మృతదేహాన్ని రుయా ఆసుపత్రికి తరలించారు. జితేంద్ర కుమార్ మృతిపై ఎస్వీ ఆర్ట్స్ కాలేజీలో విద్యార్థులు శనివారం ఆందోళనకు దిగారు. ప్రిన్సిపాల్ నారాయణమ్మను తొలగించడంతో పాటు విద్యార్థి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు.



# 5 రాష్ట్రాల్లో రాజులెవరు?

(మొదటి పేజీ తరువాయి)

ఐదు రాష్ట్రాల శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ఫలితాలు నేడు వెల్లడి కానున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య హోరా హోరీగా సాగిన ప్రచారం, పోరాటం ఈ ఫలితాల పట్ల ఎంతో ఆసక్తిని రేకెత్తించాయి. కొద్ది నెలల్లో జరగనున్న లోక్ సభ ఎన్నికలకు సెమీ ఫైనల్‌గా పరిగణించబడి ఈ 5రాష్ట్రాల ఎన్నికలు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

వివిధ దశల్లో జరిగిన ఈ ఎన్నికల్లో చివరగా గత నెల 30న తెలంగాణలో పోలింగ్ ముగిసింది. అదే రోజున వెల్లడైన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఆయా రాష్ట్రాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల విజయావకాశాలను కొంత మేరకు సూచించాయి. ఆ ఎగ్జిట్ పోల్స్‌తో ప్రజల్లో కొంత ఉత్కంఠ తగ్గినా.. నేడు విడుదలయ్యే వాస్తవ ఫలితాల పట్ల ఇంకా ఆసక్తి కొనసాగుతోంది. తెలంగాణ, ఛత్తీస్ ఘడ్‌లలో తప్ప తక్కిన మూడు రాష్ట్రాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య గట్టి పోటీ జరిగినట్లు ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి.

తెలంగాణలో దాదాపు 20ఎగ్జిట్ పోల్స్ నిర్వహించబడగా అందులో 14కాంగ్రెస్ అధికారంలోకి రానున్నట్లు తెలిపాయి. అధికార భారాసకు రెండు పోల్స్ మాత్రమే అనుకూలం కాగా మరో 4 హంగ్ ఏర్పడే అవకాశం ఉందని సూచించాయి.

ఛత్తీస్ ఘడ్‌లో 8ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెలువడగా, 6 అధికార కాంగ్రెస్ తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేయొచ్చని వెల్లడించాయి. మిగిలిన 2 ఈ రాష్ట్రం హంగ్ వైపు నడిచిందని వెల్లడించాయి.

మధ్యప్రదేశ్‌లో జరిగిన 6 ఎగ్జిట్ పోల్స్ లో 2 మాత్రమే అధికార బీజేపీకి అనుకూలంగా రాగా.. తక్కిన 4 హంగ్ అసెంబ్లీ ఎర్పడవచ్చని సంకేతాలిచ్చాయి.

రాజస్థాన్ కు సంబంధించి 3ఎగ్జిట్ పోల్స్ మాత్రమే నిర్వహించబడగా.. ఇందులో ఒకటి బీజేపీకి అనుకూలంగా రాగా.. తక్కిన 2 ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవచ్చని సూచించాయి.

ఈ 3 సర్వేల సూచనల మేరకు ప్రతిపక్ష బీజేపీ, అధికార కాంగ్రెస్ గెలవనున్న స్థానాల్లో 10 నుండి 20 మాత్రమే వ్యత్యాసం ఉండి, 13 మంది స్వతంత్రులు గెలిచే అవకాశం కనిపించడంతో రాజస్థాన్ ఫలితం పట్ల తీవ్ర ఉత్కంఠత నెలకొంది.

మిజోరాం లో జరిగిన 2 ఎగ్జిట్ పోల్స్ ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ వచ్చే అవకాశం లేదని వెల్లడించాయి. 40 స్థానాలున్న శాసనసభలో ప్రభుత్వ ఏర్పాటుకు 21 సీట్లు అవసరం కాగా.. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు అన్ని సీట్లు వచ్చే అవకాశం కనిపించని నేపథ్యంలో 5 నుంచి 10 స్థానాలు గెలిచే అవకాశం ఉన్న కాంగ్రెస్ కీలక పాత్ర పోషించవచ్చు. బీజేపీకి 2 సీట్లు దక్కే అవకాశం ఉంది.

## పిఠాపురంలో యువగళం పాదయాత్రకు..

# పోటెత్తిన జనసంద్రం

### పట్టణ వీధుల్లో టీడీపీ-జనసేన కార్యకర్తల కోలాహలం

### నేడు శీలంవారిపాకలు సెంటర్‌లో దళిత గళం పేరుతో సభ



పిఠాపురం: యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర పిఠాపురం పట్టణంలో జనసంద్రాన్ని తలపించింది. కాకినాడ రూరల్ తిమ్మాపురం నుంచి బయలుదేరిన యువగళం పాదయాత్ర పెద్దాపురం నియోజకవర్గం పవర మీదుగా చిత్రాడ వద్ద పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. చిత్రాడలో పిఠాపురం ఇన్‌ఛార్జి ఎస్వీఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో యువనేత లోకేష్‌కు అపూర్వస్వాగతం లభించింది. చిత్రాడలో ప్రధాన రహదారి జనంతో కిక్కిరిసిపోయింది.



లోకేష్ రాక సందర్భంగా పూలవర్షంతో ముంచెత్తారు. డప్పు చప్పుళ్లు, డిజె సౌండ్స్, బాణా సంచా మోతలతో కార్యకర్తలు కేరింతలు కొట్టారు. యువగళం జెండాలతో సందడి జనసేన కార్యకర్తలు, అభిమానులు సందడి చేశారు. దారిపొడువునా హారతులతో మహిళలు నీరాజనాలు పట్టారు. యువనేతతో ఫొటోలు దిగేందుకు యువతీయువకులు పోటీపడ్డారు. భారీ గజమాలలతో యువనేతను పార్టీ నేతలు, కార్యకర్తలు సత్కరించారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పాదగయ క్యాంప్ సైట్ వద్ద సెల్ఫీ విత్ నారా లోకేష్ కార్యక్రమంలో సుమారుగా వెయ్యి మందితో లోకేష్ ఫొటోలు దిగారు. అందరినీ ఆప్యాయంగా పలకరించి ఫోటోలు దిగడం పట్ల కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. పాదగయ క్యాంప్ సైట్ నుండి భోజన విరామానంతరం ప్రారంభమైన పాదయాత్రకు పిఠాపురంలో జనం పోటెత్తారు. పిఠాపురంలో లోకేష్ కి జనసేన ఇన్‌చార్జ్ ఉదయ్ శ్రీనివాస్ నేతృత్వంలో జనసైనికులు ఘనస్వాగతం పలికారు. పిఠాపురంలో రోడ్డుకి ఇరువైపులా జనం బారులు తీరారు. భవనాలు ఎక్కి లోకేష్ కి జనం అభివాదం చేశారు. యువత, మహిళలు, వృద్ధులను కలుస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. 215వరోజు యువనేత లోకేష్ 19.8 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2964.4 కి.మీ.లు పూర్తయింది. యువగళం పాదయాత్రలో భాగంగా ఆదివారం సాయంత్రం పొన్నాడలో దళితగళం పేరుతో నిర్వహించే సభకు యువనేత లోకేష్ హాజరవుతారు.



























## గ్రామానికి దూరంగా భూములిచ్చారు: చిత్రాడ గ్రామ ప్రజలు

పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామప్రజలు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో రెండేళ్ల క్రితం సెంటు పట్టా భూములు ఇచ్చారు. గ్రామానికి దూరంగా పక్కనున్న నరసింగపురం గ్రామానికి దగ్గర్లో ఇచ్చారు. గ్రామానికి దూరంగా ఉండడంతో మేం ఎవరూ అక్కడికి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఒక్కరు కూడా ప్రభుత్వం ఇచ్చిన సెంటు పట్టాల్లో ఇళ్లు కట్టుకోలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామంలో అందుబాటులో స్థలాలు ఇప్పించాలి.

**నివాసయోగ్యమైన స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మిస్తాం**

జగన్మోహన్ రెడ్డి సెంటు పట్టాల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా రూ.7వేల కోట్లు దోచుకున్నారు. వైసీపీ నేతల అవినీతి సంపాదన కోసం సామాన్యులకు నివాసానికి పనికిరాని స్థలాలు ఇచ్చారు. సామాన్యుడి నుండి తక్కువ ధరకు స్థలాలు కొని అధిక ధరలకు భూములు అమ్ముకుని వైసీపీ నేతలు జేబులు నింపుకున్నారు. మేం అధికారంలోకి వచ్చాక వైసీపీ భూ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపిస్తాం. పేదలకు నివాసయోగ్యమైన స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మిస్తాంమని లోకేష్ హామీ ఇచ్చారు.

## సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ల్యాండ్ టైటిలింగ్ చట్టం: పిఠాపురం న్యాయవాదులు

యువనేత నారా లోకేష్‌ను పిఠాపురం న్యాయవాదులు కలిసి వినతి పత్రం సమర్పించారు. జగన్ ప్రభుత్వం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం-2023ను రద్దు చేయాలి. ఈ చట్టం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉంది. సివిల్ కోర్టులకు విచారణ పరిధి లేకుండా చేశారు. ప్రభుత్వ పరిధిలో పనిచేసే ల్యాండ్ టైటిలింగ్ అధికారులపై రాజకీయ జోక్యం ఉండే ఆస్కారం ఉంది. సివిల్ కేసులు వేగవంతంగా పరిష్కరించాలనుకుంటే కోర్టులు, సిబ్బంది సంఖ్యను పెంచాలి. న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలి. జగన్ ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమానికి ఇస్తానన్న రూ.100కోట్లలో రూ.75కోట్లు నేటికీ రాలేదు. కోర్టుల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి, నిర్మాణ దశలో ఉన్న కోర్టు భవనాలు పూర్తిచేయాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి కేసులు వేగంగా పరిష్కరించాలి. రూ.20 అడ్వకేట్ వెల్ఫేర్ స్టాంపును రద్దు చేసి, రూ.100 వెల్ఫేర్ స్టాంపును అమలు చేయాలి.

న్యాయవాదుల కుటుంబాలకు ఆరోగ్య బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలి. 41ఏ సీఆర్పీసీ నోటీసుల దుర్వినియోగం అవుతున్న నేపథ్యంలో కొత్త మార్గదర్శకాలు రూపొందించాలి.

**ఆ చట్టాన్ని రద్దు చేస్తాం, న్యాయవాదుల సంక్షేమ నిధిని పెంచుతాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో న్యాయానికి సంకెళ్లు వేసే దుర్మార్గపు సంస్కృతిని తెచ్చాడు. న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపై దాడులు, అక్రమ కేసులతో వేధింపులకు దిగుతున్నారు. సామాన్యుడికి న్యాయాన్ని దూరం చేసేలా నల్ల చట్టాలు తెస్తున్నారు. న్యాయమూర్తులను సైతం సైకో సోషల్ మీడియా గ్రూపుల్లో కించపరు స్తున్నారు. మేం అధికారంలోకి వచ్చాక న్యాయవాదులకు రక్షణ చట్టం తెస్తాం. ల్యాండ్ లైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తాం. న్యాయ వాదుల సంక్షేమ నిధిని పెంచుతాం. నిలిచిపోయిన కోర్టు భవనాల పనులు పూర్తిచేస్తాం. సత్వర న్యాయం ఫాస్ట్ ట్రాక్ కోర్టులను అమల్లోకి తెస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



## అఘాయిత్యాలను అరికట్టాలి: పిఠాపురం దళితులు

పిఠాపురం అంబేద్కర్ సెంటర్‌లో ఎస్సీ సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. జగన్మోహన్ రెడ్డి రద్దు చేసిన 27 దళిత సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలి. విదేశీవిద్యకు జగన్ పేరు తీసేసి అంబేద్కర్ పేరు పెట్టాలి. దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలి. నిందితులను కఠినంగా శిక్షించాలి. దళితుల వద్ద లాక్కున్న అసైన్డ్ భూములను తిరిగి ఇప్పించాలి. విద్యాప్రోత్సాహకాలను గతంలో ఇచ్చిన విధంగా ఇవ్వాలి. ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీచేయాలి.

**కఠిన చర్యలు తీసుకుంటాం**

దళిత బిడ్డలను మేనమామగా చూసుకుంటానని చెప్పిన జగన్... కంసమామలా తయారయ్యారు. కాకినాడలో డ్రైవర్ సుబ్రహ్మణ్యంను దారుణంగా హత్యచేసి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్యే అనంతబాబును జగన్ వెంటేసుకుని తిరుగుతున్నారు. తూర్పుగోదావరి జిల్లా సీతానగరంలో ఇసుక అక్రమాలపై ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్ కు పోలీస్ స్టేషన్ లోనే గుండుకొట్టించినా ఇప్పటివరకు చర్యలు లేవు. డాక్టర్ సుధాకర్ నుంచి డాక్టర్ అచ్చెన్న వరకు ఎంతోమంది దళితులను వైసిపి ప్రభుత్వం పొట్టనబెట్టుకుంది. దళితుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన జగన్... దళితులను ఊచకోత దమనకాండ సాగిస్తున్నారు. దళితుల కోసం గత ప్రభుత్వం అమలుచేసిన 27సంక్షేమ పథకాలు రద్దు చేసి తీరని ద్రోహం చేశాడు. టిడిపి - జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దళితుల వద్ద లాక్కున్న భూములను తిరిగి వారికి అప్పగించేలా చర్యలు తీసుకుంటాం. వైసిపి ప్రభుత్వం రద్దుచేసిన సంక్షేమ పథకాలను పునరుద్దరిస్తాం. ఎస్సీ, ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీచేస్తాం. దళితులను వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని లోకేష్ చెప్పారు.





## కమ్యూనిటీ హాల్ నిర్మించాలి: పిఠాపురం బీసీ సామాజికవర్గీయులు

పిఠాపురం హాస్పటల్ వద్ద బీసీ సామాజికవర్గీయులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ పాలనలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పిఠాపురం కౌన్సిల్ రూ.70లక్షలు మంజూరుకు తీర్మానం చేసింది. వర్క్ ఆర్డర్ వచ్చేనాటికి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కమ్యూనిటీహాల్ నిర్మాణాన్ని రద్దు చేసింది. వైసీపీ ఎమ్మెల్యే దొరబాబు తన పీఏతో కలిసి కమ్యూనిటీ హాల్ కు కేటాయించిన స్థలాన్ని రూ.2 కోట్లకు అమ్మేందుకు ప్రయత్నం చేశారు. దీనిపై మేం ఆందోళన చేయగా ఎమ్మెల్యే, ఆయన పీఏ వెనక్కి తగ్గారు. నియోజకవర్గం వ్యాప్తంగా 1.10 లక్షల మంది బీసీలు ఉన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక కమ్యూనిటీ హాల్ నిర్మించాలి.

**నిధులు కేటాయించి పూర్తిచేస్తాం**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక బీసీలను అణచివేయడమే పనిగా పెట్టుకున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ 10శాతం తగ్గించడంతో 16,500 మంది బీసీలు పదవులకు దూరమయ్యారు. బీసీల కోసం ఖర్చుచేయాల్సిన రూ.75,760 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించి అన్యాయం చేశారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక పిఠాపురం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించి పూర్తిచేస్తాం. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని అమల్లోకి తేవడం ద్వారా బిసిలపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని లోకేష్ స్పష్టం చేశారు.



## ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి: మోటార్ మెకానిక్ వర్కర్లు

పిఠాపురం పాతబస్టాండులో మోటారు మెకానిక్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు యువనేత లోకష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 20లక్షల మంది మెకానిక్ లు ఉన్నాం. మీరు అధికారంలోకి వచ్చాక మాకు పనిముట్లు ఇచ్చి ఉపాధి కల్పించాలి. మెకానిక్ ల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి. మెకానిక్ లకు రాష్ట్రంలో ఎక్కడా సంఘం భవనాలు లేవు..కట్టించాలి.

**స్థలంతో పాటు ఇల్లు నిర్మించి ఇస్తాం**

జగన్మోహన్ రెడ్డి విధ్వంసక పాలనలో చేతవృత్తులన్నీ తీవ్రంగా దెబ్బతిన్నాయి. టీడీపీ హయాంలో ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందించి ఆదుకున్నాం. మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే మోటార్ మెకానిక్ లకు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇచ్చి, టూల్ కిట్స్ అందజేస్తాం. మోటారు మెకానిక్ లు షెడ్లు ఏర్పాటు చేసుకునేందుకు తక్కువ వడ్డీతో సబ్సిడీ రుణాలు అందజేస్తాం. ఇళ్లు లేని మెకానిక్ లకు ఇంటి స్థలంతోపాటు ఇల్లు నిర్మించి ఇస్తాం. బీమా సౌకర్యం కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



## పెత్తందారు జగన్‌కు పేదోడి ఆకలి తెలుస్తుందా?!

పేదల ఆకలి తీర్చేందుకు పిఠాపురం పాత బస్టాండు సెంటర్‌లో గత టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ ఇది. అధికారాన్ని అడ్డుపెట్టు కొని లక్షల కోట్లు పోగేసిన జగన్... పేదలు కడుపు నిండా అన్నం తినడం ఓర్వలేక అన్న క్యాంటీన్లను రద్దుచేశాడు. ఎన్నికల సమయంలో ఓట్లకోసం ముద్దులు పెట్టి బుగ్గలు నిమరడం, అవసరం తీరిపోయాక పిడిగుద్దులతో హింసించడం జగన్మోహన్ రెడ్డి నైజం. పాపపు సొమ్ముతో ఊరికో ప్యాలెస్ కట్టి లీటర్ వెయ్యి రూపాయల నీళ్లు తాగే పెత్తందారుకు పేదోడి ఆకలి కేకలు వినిపిస్తాయా?!

# ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

## - ప్రైవేటు టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి ఆలయం సెంటర్‌లో ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసేయేషన్ ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు టీచర్స్, లెక్చరర్లు 4లక్షల మంది ఉన్నాము. అరకొర జీతాలతో జీవనం సాగిస్తున్నాం. మాకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు జారీ చేసి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి. మాకు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు వర్తింపజేయాలి. ప్రతి ప్రైవేటు టీచర్‌కు రూ.12వేలు కనీస జీతం ఇప్పించాలి. ప్రైవేటు టీచర్లకు ప్రత్యేక కార్పొరేషన్ పెట్టి, నిధి ఏర్పాటు చేసి మరణించిన వారి కుటుంబాలకు బీమా కల్పించాలి. మా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మ్యానిఫెస్టోలో పెట్టే అంశాలను అమలు చేయాలి.

**వర్తించేలా చర్యలు తీసుకుంటాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో విద్యారంగం పూర్తిగా భ్రష్టుపట్టించారు. రకరకాల నిబంధనలు విధించి ప్రైవేటు విద్యాసంస్థలను జే ట్యాక్స్ కోసం జగన్మోహన్ రెడ్డి వేధించి వసూళ్లు చేస్తున్నాడు. కరోనా సమయంలో ప్రైవేట్ టీచర్లను ప్రభుత్వం ఆదుకోకపోవడంతో కూలీపనులకు వెళ్లిన ఘటనలు కూడా చూశాం. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రైవేట్ టీచర్లు, లెక్చరర్లకు ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకుంటాం. ప్రైవేట్ టీచర్లకు ఈఎస్ఐ, పీఎఫ్, బీమా వంటి సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటామని లోకేష్ చెప్పారు.

## విజయవంతంగా అమలవుతున్న జలగన్న గుంతల పథకం!!



రాష్ట్రవ్యాప్తంగా జలగన్న గుంతల పథకాన్ని పకడ్బందీగా అమలుచేస్తున్నారు. ఇది పిఠాపురం ఉప్పాడ సెంటర్ రైల్వేగేటు వద్ద గోతులమయమైన రోడ్డు. రాష్ట్రంలోని అధ్వాన్న రోడ్లపై పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి సెటైర్లు వేస్తున్నా నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అంటూ తనకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నాడు దివాలాకోరు సిఎం జగన్. కాంట్రాక్టర్లకు రూ.2లక్షల కోట్లు బకాయిలు పెట్టడంతో టెండర్లు పిలిచినా రోడ్లు వేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. 10 కి.మీ.ల ప్రయాణానికి కూడా హెలీకాప్టర్ ఉపయోగించే జగన్మోహన్ రెడ్డికి జనం కష్టాలెలా తెలుస్తాయి?!

**- నారా లోకేష్**

**(యువగళం పాదయాత్ర నుండి.)**

# దోమలవల్ల నిత్యం అనారోగ్యాలు: పిఠాపురం ప్రజలు

పిఠాపురం లారీ యూనియన్ వద్ద జగ్గయ్య చెరువు కాలనీ, రథాలపేట వాసులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పిఠాపురం జగ్గయ్యచెరువు పాత, కొత్త కాలనీల్లో డ్రైనేజీలు లేవు. మా ప్రాంతంలో 10వేల మంది జనాభా ఉన్నారు. మురికినీటి ప్రభావంతో దోమలవల్ల నిత్యం అనారోగ్యానికి గురవుతున్నాం. మా ప్రాంతానికి హైస్కూల్ లేదు. రథాల చెరువులో నాలుగున్నరేళ్లుగా దళితులకు సబ్సిడీ లోన్లు ఇవ్వడం లేదు. దళితులకు వాహనమిత్ర లోన్లు ఇవ్వడం లేదు. కులాంతర వివాహాలకు ప్రోత్సాహకాలు లేవు. దళిత విద్యార్థులకు ఉపకారవేతనాలు నిలిపేశారు. దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయి. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి.

**డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం**

జగన్మోహన్ రెడ్డి పాలనలో స్థానిక సంస్థలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయి. వైసిపి ప్రభుత్వానికి పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజలకు సౌకర్యాల కల్పనపై లేదు. మున్సిపాలిటీల్లో కనీసం బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధులు లేవు. మేం అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థలకు బలోపేతం చేసి, మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. జగ్గయ్య చెరువులో డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. దళితులకు గత ప్రభుత్వం అమలుచేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్దరిస్తాం. దళితులపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించి, రక్షణ కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

## మా సమస్యలను పరిష్కరించాలి: ముస్లిం సామాజికవర్గ ప్రతినిధులు

పిఠాపురం ఉప్పాడ సెంటర్‌లో ముస్లిం సామాజికవర్గీయులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. టీడీపీ హయాంలో పిఠాపురంలో 4 మసీదుల నిర్మాణానికి అనుమతులిచ్చారు. అప్పట్లో ఒక్కో మసీదుకు రూ.10లక్షల నిధులు మంజూరు చేశారు. షాధీఖానా కోసం 21సెంట్ల స్థలం, రూ.50లక్షలు నిధులు మంజూరు చేశారు. ముస్లింల శ్మశానాల కోసం రూ.20లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రద్దుచేసింది. గత ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు లేకుండా అమలుచేసి దుల్హన్ పథకాన్ని అడ్డగోలు నిబంధనలు విధించి పేదలకు అందకుండా చేశారు. టీడీపీ పాలనలో మా ప్రాంతంలో ముస్లింల స్వయం ఉపాధికి 15 మందికి లక్ష చొప్పున రుణం ఇచ్చారు. వైసీపీ పాలనలో ఒక్క రూపాయి రుణం కూడా ఇవ్వలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించాలి.

**గతంలో మైనారిటీలకు అమలు చేసిన పథకాలన్నింటినీ తిరిగి తెస్తాం**

జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ముస్లింల సంక్షేమాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. ముస్లిం మైనారిటీలకు చెందాల్సిన రూ.5,400 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించారు. పేద ముస్లింలకు గత ప్రభుత్వం అమలుచేసిన దుల్హన్ పథకాన్ని నిబంధనలతో నీరుగార్చారు. అబ్దుల్ సలాం, ఇబ్రహీం, హాజీరా, మిస్బా వంటి అనేక మందిని వేధించి పొట్టనబెట్టుకున్నారు. మైనారిటీలకు చెందిన వేలకోట్ల వక్ఫ్ బోర్డు ఆస్తులను వైసిపి నేతలు కొట్టేశారు. టిడిపి అధికారంలోకి వచ్చాక గతంలో అమలు చేసిన పథకాలన్నింటినీ మైనారిటీలకు అందిస్తాం. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుద్వారా పేద ముస్లింల స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటాం. దుల్హన్, విదేశీవిద్య తదితర పథకాలను పునఃప్రారంభిస్తామని లోకేష్ చెప్పారు.



# సాగర్ డ్యామ్‌పైకి చేరుకున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు

## డ్యాంను ఖాళీ చేయకూడదని ఏపీ పోలీసుల నిర్ణయం

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పర్యవేక్షణ బాధ్యతలను కృష్ణా బోర్డుకు, కేంద్ర బలగాలకు అప్పగించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు ఏపీ, తెలంగాణ అంగీకరించాయి. ఈ నేపథ్యంలో సీఆర్‌పీఎఫ్ బలగాలు సాగర్ డ్యామ్‌పైకి చేరుకున్నాయి. శని వారం తెల్లవారుజాము 5 గంటల నుంచి ఒక్కో పాయింటును కేంద్ర బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. సీఆర్పీఎఫ్ బలగాల రాకతో తెలంగాణ పోలీసులు డ్యామ్ వద్ద నుంచి వెనుదిరిగారు. సాగర్ నుంచి ఏపీ నీటి విడుదల, ఆ రాష్ట్ర పోలీసు బలగాల మోహరింపు నేపథ్యంలో శుక్రవారం కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజయకుమార్ భల్లా రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డీజీపీలు, నీటిపారుదల శాఖ అధికారులతో ఆన్‌లైన్ ద్వారా అత్యవసర సమీక్ష నిర్వహించారు. డ్యాం నిర్వహణ తాత్కాలికంగా సీఆర్పీఎఫ్ పర్యవేక్షణలో ఉంటుందని సూచించారు.

**పోటాపోటీ కేసులు**

నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ వ్యవహారంపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య పోటాపోటీగా కేసులు నమోదు అవుతున్నాయి. తమపై దాడి చేసి సాగర్ డ్యామ్ పైకి అక్రమంగా చొరబడ్డారని ఏపీ పోలీసులపై డ్యామ్ వద్ద సెక్యూరిటీగా ఉన్న తెలంగాణ సిబ్బంది ఫిర్యాదు చేశారు. అలాగే అనుమతి లేకుండా సాగర్ నీటిని విడుదల చేశారని ఏపీ ఇరిగేషన్ శాఖ అధికారులపై తెలంగాణ ఇరిగేషన్ శాఖ అధికారులు ఫిర్యాదు ఇచ్చారు. ఈ రెండు ఫిర్యాదులపై నాగార్జునసాగర్ పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉండగానే, తాజాగా తెలంగాణ పోలీసులపై ఏపీ ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు చేశారు. సాగర్ డ్యామ్‌పై తమ విధులను అడ్డుకున్నారని విజయ పురి సౌత్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చారు. ఏపీ ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదు మేరకు తెలంగాణ పోలీసులపై విజ యపురి స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసు నమోదు అయ్యింది. తెలంగాణ పోలీసులపైనా ఏపీ పోలీసుల ఫిర్యాదు మేరకు కేసు నమోదయింది. కృష్ణా జలాల పంప కాల్లో రెండు రాష్ట్రాల మధ్య మరోసారి నెలకొన్న వివాదం నేపథ్యంలో.. ఇరు రాష్ట్రాల అధికారులు పోటాపోటీగా కేసులు పెట్టుకోవడం చర్చనీయాంశంగా మారింది.

**డ్యాంను ఖాళీ చేయకూడదని ఏపీ పోలీసుల నిర్ణయం**

అమరావతి: సీఆర్‌పీఎఫ్ పర్యవేక్షణకు అంగీకరించిన ఏపీ ప్రభుత్వం చివరి నిమిషంలో యూటర్న్ తీసుకుని 6వ తేదీ వరకు సాగర్ డ్యాంను ఖాళీ చేయకూడదని నిర్ణయం తీసుకుంది. బాపట్ల జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో విజయపురి సౌత్‌లో వెయ్యి మంది ఏపీ పోలీసులు మకాం వేశారు. డ్యాం నిర్వహణపై 6వ తేదిన కేంద్రం ఒక నిర్ణయం తీసుకునే వరకూ ఖాళీ చేయకూడదని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే బలగాలకు తమ ప్రాంతాన్ని తెలంగాణ పోలీసులు అప్పగించారు. డ్యాంలో 13వ గేట్ వరకు ఇంకా ఏపీ పోలీసుల అధీనంలోనే ఉంది. 6వ తేదీన కేంద్రం సమావేశాన్ని ఏర్పాటు చేసింది. అప్పటివరకు డ్యాంపైనే ఉండాలని నిర్ణయించి నట్టు సమాచారం. కేంద్రం ఎలా స్పందిస్తుందోనని అందరిలో ఆసక్తి నెలకొంది. సోమవారం మరోసారి డ్యాంపై పరిస్థితిని కేంద్రం సమీక్షించనుంది.

# కృష్ణాబోర్డు పరిధిలోకి తెలుగు రాష్ట్రాల ప్రాజెక్టులు!

**- కేంద్రం యోచన.. 6న కీలక సమావేశం**

**- ఏపీ పంపిన ఇండెంట్‌పై రేపు నిర్ణయం**

**- అప్పటివరకు నీటి విడుదల నిలిపివేయాలని అదేశం**

న్యూఢిల్లీ: నాగార్జునసాగర్, శ్రీశైలం జలాశయాలు, వాటికి అనుబంధంగా ఉన్న ఉమ్మడి నిర్మాణాలను కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కు అప్పగించే ప్రక్రియను కేంద్ర జలశక్తి శాఖ ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. గత మూడు రోజులుగా నాగార్జునసాగర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాలను కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. కేఆర్ఎంబీ పర్యవేక్షణలో ప్రాజెక్టులను.. సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ భద్రత పరిధిలోకి రెండు జలాశయాలను తీసుకురావాలని యోచిస్తోంది. జలాశయాల నిర్వహణ మొత్తం కేఆర్ఎంబీకే అప్పగించాలని కేంద్రం ఇప్పటికే కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**అత్యవసర సమావేశం 6కి వాయిదా**

నాగార్జునసాగర్ వద్ద చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి నేతృత్వంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం వాయిదా పడింది. ఆదివారం ఎన్నికల కౌంటింగ్ ఉన్నందున తెలంగాణ అభ్యర్థన మేరకు సమావేశాన్ని ఈ నెల 6కి వాయిదా వేసింది. సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులకు సంబంధించి తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాలపై ఈ నెల 6న మరోసారి చర్చించనున్నారు.

**అప్పటివరకు నీటి విడుదల నిలిపివేత**

కేంద్ర జలశక్తి శాఖ శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమావేశానికి తెలుగు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు (సీఎస్ లు), సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరళ్లు హాజరయ్యారు. సీడబ్ల్యూసీ, కృష్ణా బోర్డు ఛైర్మన్లు నేరుగా పాల్గొన్నారు. తమ నీటి అవసరాలు, ప్రాజెక్టుల వద్ద పరిస్థితిని ఏపీ అధికారులు వివరించారు. ఏపీ పంపిన ఇండెంట్‌పై ఈ నెల 4న నిర్ణయం తీసుకోవాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)ను జలశక్తి శాఖ ఆదేశించింది. అప్పటివరకు సాగర్ నుంచి నీటి విడుదల నిలిపివేయాలని ఏపీకి సూచించింది.

ఏపీ తరపున సీఎస్ జవహర్ రెడ్డి పలు అంశాలను జలశక్తి శాఖకు వివరించారు. కృష్ణా జలాల పంపిణీ, నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణపై వివరణ ఇచ్చారు.

విద్యుదుత్పత్తి కోసం తెలంగాణ ప్రభుత్వం నీటిని విచక్షణ రహితంగా వాడుతోందని ఆరోపించారు. ముఖ్యంగా, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నీటి వాడకానికి తెలంగాణ ప్రభుత్వానికి ఓ పరిమితి అంటూ లేకుండా పోయిందని కేంద్రానికి వివరించారు. శ్రీశైలం డ్యామ్ నుంచి విద్యుదుత్పత్తి కోసం విడుదల చేసిన నీటిని మళ్లీ నాగార్జునసాగర్ నుంచి సాగుకు వాడుకుంటున్నారని తెలిపారు. ఇలా రెండు విధాలుగా తెలంగాణ ప్రయోజనం పొందుతోందని వివరించారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వహణ ఏపీ చేతుల్లో ఉండగా, ఎడమవైపున ఉన్న విద్యుత్ కేంద్రాన్ని తెలంగాణ తీసేసుకుందని సీఎస్ జవహర్ రెడ్డి వివరించారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడివైపు భాగం ఏపీ భూభాగంలోనే ఉందని, ఆ భాగాన్ని కూడా తెలంగాణ తన అధీనంలోకి తీసుకుందని ఆరోపించారు. శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించేందుకు తాము గతంలోనే అంగీకరించామని, కానీ ప్రాజెక్టుల అప్పగింతకు తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసిందని తెలిపారు. తాగునీటి అవసరాలకు 5 టీఎంసీల నీరు అవసరం అని ఇండెంట్ ఇచ్చామని, ఏపీ ఇండెంట్ పై కేఆర్ఎంబీ త్వరగా నిర్ణయం తీసుకోవాలని సీఎస్ జవహర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సాగర్ నుంచి నీటి నిలుపుదలకు అంగీకరిస్తున్నామని పేర్కొన్నారు. డిసెంబరు 6న ఢిల్లీలో జరిగే సమావేశానికి హాజరవుతామని వెల్లడించారు.

# రాజకీయ లబ్ధి కోసమే నీటి చిచ్చు

## స్వప్రయోజనాలే లక్ష్యంగా సాగర్‌పై జగన్నాటకం: ధూళిపాళ్ల

- **కృష్ణాజలాలపై ఏనాడూ కేంద్రానికి లేఖ కూడా రాయని జగన్‌రెడ్డి..**
- **హఠాత్తుగా రైతులకోసమే దండయాత్ర చేశానని చెప్పడం ప్రజల్ని మోసగించడమే**
- **రాష్ట్ర నీటి హక్కులు కాపాడేందుకు నాలుగున్నరేళ్లలో ఒక్కసారి కూడా ప్రయత్నించని జగన్**
- **ఎన్నికల సమయంలో నీటివివాదం రాజేయడం తెలుగువారి మధ్య చిచ్చు రేపడంలో భాగమా?**

అమరావతి: నాగార్జున సాగర్‌పై వందలాది పోలీసులతో జగన్‌రెడ్డి చేయించిన దండయాత్ర రాష్ట్ర ప్రయోజనాలకోసమా, ఆయన రాజకీయ ప్రయోజనాలకోసమా అని టీడీపీ సీనియర్ నేత, మాజీ శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ప్రశ్నించారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డెల్టా రైతాంగం నీళ్లులేక రోడ్లెక్కి ఆందోళనలు చేసినా... చివరి ఆయకట్టు భూములు ఎండిపోతున్నాయని గగ్గోలు పెట్టినా నోరు మెదపని జగన్ రెడ్డి, నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో తొలిసారి 7 లక్షల ఎకరాలు బీడు పడినా స్పందించని జగన్‌రెడ్డి, నీళ్లు ఇవ్వాలంటూ రైతులు కన్నీళ్లతో వేడుకున్నా కనికరించని కసాయి ముఖ్యమంత్రి, తెలంగాణలో ఎన్నికలు జరిగే ముందు రోజు రాత్రికి రాత్రి తన పోలీసు సైనాన్ని సాగర్ డ్యామ్ పైకి పంపి వీరంగం వేయించడం ఎంతటి దిగజారుడుతనమో ప్రజలే ఆలోచించాలన్నారు.

నవంబర్ 30న తెలంగాణలో ఎన్నికలు జరుగుతుంటే...29 అర్ధరాత్రి జగన్ రెడ్డి తన జగన్నాటకానికి తెరతీశాడు. పల్నాడు జిల్లాలోని వెల్దుర్తిలో జగన్ రెడ్డి వరికె పూడిశెల ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయడానికి వెళ్లినప్పుడు.. ఆ ప్రాంతంలో ఎండిన పత్తిపంట ఆయనకు కనిపించలేదా? నాగార్జున సాగర్ వివాదాన్ని ఎన్నికల సమయంలో జగన్ రాజేయడం విడిపోయినా కలిసుంటున్న తెలుగువారి మధ్య చిచ్చురేపడంలో భాగమా.. సమసిపోయిన ప్రాంతీయ విద్వేషాలను తిరిగి రెచ్చగొట్టి లబ్ధి పొందడంలో భాగమో జగన్ రెడ్డి తక్షణమే సమాధానం చెప్పాలి. రాష్ట్ర నీటిహక్కులు కాపాడాలనే తపన, తాపత్రయం నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డిలో ఏ కోశానా కనిపించలేదు. 23 మంది లోక్‌సభ సభ్యుల్ని ఉంచుకొని కూడా ఏనాడూ కేంద్రప్రభుత్వంతో రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాపై జగన్ రెడ్డి మాట్లాడింది లేదు. నిజంగా తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం నుంచి విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని వాడుకొని ఉంటే.. ఏపీ ప్రభుత్వం తరుపున జగన్ రెడ్డి ఒక్క లేఖ కూడా ఎందుకు కేంద్రానికి రాయలేదు? వాస్తవంగా జగన్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తికోసం ఎన్నోసార్లు శ్రీశైలంలో నీటిని వాడుకుంది. ఇన్నేళ్లలో ఎన్నిసార్లు జగన్ రెడ్డి తన అభ్యంతరం తెలిపాడు. ఏనాడూ ఒక్క మాట మాట్లాడకుండా, కనీసం కంటితుడుపు చర్యగా కూడా కేంద్రానికి లేఖరాయని జగన్ రెడ్డి..హఠాత్తుగా ప్రజలకోసం సాగర్ డ్యామ్ పై దండయాత్ర చేశానని చెప్పడం ప్రజల్ని మోసగించడమే. జగన్ రెడ్డికి తన ప్రయోజనాలు.. తన కేసుల మాఫీ తప్ప.. రాష్ట్రప్రయోజనాలు పట్టవనడానికి నాలుగున్నరేళ్లుగా కృష్ణాజలాల విషయంలో అనుసరించిన తీరే నిదర్శనమని ధూళిపాళ్ల విమర్శించారు.



### సంబంధిత లేఖను జగన్ రెడ్డి తక్షణమే బయటపెట్టాలి

ఏపీ ప్రభుత్వం 15 టీంఎంసీలను సాగునీటి అవసరాలకోసం అడిగిందని, దానిలో భాగంగా షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 10 నుంచి 20వ తేదీ వరకు 5 టీఎంసీలకు బదులు 5.016 టీఎంసీల నీళు ఇచ్చామని రాష్ట్రానికి కేఆర్ఎంబీ రాసిన లేఖలో స్పష్టంగా చెప్పారు. నవంబర్ నెలలో నీటిని కేటాయించాలంటూ ఏపీ ప్రభుత్వం నుంచి ఎలాంటి విజ్ఞప్తి రాలేదని కూడా కేఆర్ఎంబీ స్పష్టంగా చెప్పింది. నిజంగా జగన్ ప్రభుత్వం నవంబర్ నెలలో నీటి కేటాయింపులు కోరి ఉంటే, దానికి సంబంధించిన లేఖను తక్షణమే బయటపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. ఏపీ ప్రభుత్వం కోరిన మొత్తం 15 టీఎంసీల్లో అక్టోబర్లో 5.. జనవరిలో 5.. ఏప్రిల్ లో 5 టీఎంసీలు ఇవ్వాలని కేఆర్ఎంబీ నిర్ధారణ చేసినా.. జగన్ నీటికోసం దండయాత్ర చేయించాననడం ముమ్మాటికీ ప్రజల్ని మోసగించడమేనని ధూళిపాళ్ల దుయ్యబట్టారు.

### జగన్‌రెడ్డి చేత గానితనం వల్లే..

తెలంగాణ.. ఏపీల మధ్య నీటి కేటాయింపులపై పున:సమీక్ష చేయాలని బ్రిజేశ్ కుమార్ ట్రైబ్యునల్ ను కేంద్రప్రభుత్వం ఆదేశించడానికి కారణం జగన్ రెడ్డి చేత గానితనం కాదా? బచావత్ ట్రైబ్యునల్ గతంలోనే ఆంధ్రప్రదేశ్ ..తెలంగాణ రాష్ట్రాలకు ప్రాజెక్టుల వారీగా నీటికేటాయింపులు చేసింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ కేటాయింపులకు ఒప్పుకున్న తెలంగాణ ప్రభుత్వం తర్వాత జగన్ రెడ్డి ఏపీ ముఖ్యమంత్రి అయ్యాక నీటి కేటాయింపుల్లో తమకు అన్యాయం జరిగిందని సుప్రీంకోర్టుకు వెళ్లింది నిజం కాదా? తెలంగాణ వాదనపై రెండో అపెక్స్ కౌన్సిల్లో ఏపీ ప్రభుత్వం గానీ.. ముఖ్యమంత్రి హోదాలో జగన్ రెడ్డి గానీ ఎందుకు అభ్యంతరం చెప్పలేదు? నాలుగున్నరేళ్లలో అపెక్స్ కౌన్సిల్లో తెలంగాణ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తూ..ఒక్క లేఖను కూడా జగన్ ఎందుకు ఇవ్వలేదు? రాష్ట్ర నీటి హక్కుల్ని.. రైతాంగం ప్రయోజనాల్ని జగన్ రెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం తాకట్టు పెట్టాడు అనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? నిజంగా జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇరు రాష్ట్రాల నీటికేటాయింపులపై పున:సమీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చాక కోర్టుకు వెళ్లడమేంటి? అసలు అలాంటి చర్చ వచ్చినప్పుడే రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి తన అభ్యంతరం ఎందుకు తెలియచేయలేదు. పలుమార్లు ఢిల్లీ వెళ్లినప్పుడు కూడా జగన్ రెడ్డి.. నీటి కేటాయింపుల్లో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడలేదు. రాష్ట్రానికి రావాల్సిన నీటిని అడ్డుకుంటూ.. తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులపై జగన్ రెడ్డి ఏనాడూ ఎందుకు నోరుమెదపలేదు? అనేక సందర్భాల్లో ఏమీ పట్టనట్టు మౌనంగా ఉన్న జగన్ రెడ్డి.. కావాలనే పక్క రాష్ట్రంలో ఎన్నికలు జరిగే సమయంలో జగన్నాటకం మొదలెట్టాడని ధూళిపాళ్ల విమర్శించారు.

### రైతులు ఆగ్రహంతో ఉన్నారని తెలిసే అర్ధరాత్రి ప్రాజెక్టులపై డ్రామాలు

జగన్ రెడ్డి తమకు తీరని అన్యాయం చేశాడని ఏపీ రైతాంగం గ్రహించింది. రైతులు తనను.. తనప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి సిద్ధంగా ఉన్నారని గ్రహించే... జగన్ రెడ్డి అర్ధరాత్రి డ్రామాలకు తెరలేపాడు. అవుకు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి కాకపోయినా రహస్యంగా టన్నెల్ ప్రారంభోత్సవానికి సిద్ధమయ్యాడు. నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డి ఇరిగేషన్ రంగానికి చేసిన ఖర్చు... చంద్రబాబు హయాంలో పెట్టిన ఖర్చుతో పోలిస్తే దిగదుడుపే. చంద్రబాబు ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు ఖర్చు పెడితే.. జగన్ రెడ్డి 4 ఏళ్ల 8 నెలల్లో రూ. 32వేల కోట్లు మాత్రమే ఖర్చుపెట్టాడు. జగన్ రెడ్డి సాగు నీటి రంగానికి పెట్టినట్టు చెబుతున్న ఖర్చులో వాస్తవంగా ప్రాజెక్టుల నిర్మా ణానికి వెచ్చించింది అరకొరే. రాష్ట్రంలో తలెత్తిన తీవ్ర దుర్భిక్షానికి కారణం జగన్ రెడ్డి కాదా? 490 మండలాలు తీవ్రదుర్భిక్షంలో ఉంటే.. రైతులు పంటలు వేసి తీవ్రంగా నష్టపోతే జగన్ రెడ్డి పైసా కూడా ఆర్థిక సహాయం చేయకపోవడం దారుణం కాదా? జగన్ రెడ్డి ఇసుక దోపిడీకి ఏకంగా ప్రాజెక్టులే కొట్టుకుపోయింది నిజం కాదా అని ధూళిపాళ్ల నరేంద్ర ప్రశ్నించారు.

# నరసరావుపేట ఎమ్మెల్యే వేధింపులు

## సీఎం జగన్ క్యాంపు ఆఫీసు వద్ద కుటుంబం ఆత్మహత్యాయత్నం



తాడేపల్లి: పల్నాడు జిల్లా నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వేధిస్తున్నారంటూ ఓ కుటుంబం తాడేపల్లిలోని సీఎం జగన్ క్యాంపు కార్యాలయం వద్ద శనివారం ఆత్మహత్యాయత్నం చేసింది. నరసరావుపేటకు చెందిన సాంబశివరావు కుటుంబం పెట్రోల్ పోసుకునేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. బాధితుల నుంచి పెట్రోల్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. 2021లో గుంటూరుకు చెందిన వ్యక్తి వద్ద 6 ఎకరాల పొలాన్ని కొనుగోలు చేసినట్లు సాంబశివరావు తెలిపారు. ఆ పొలం ధర పెరగడంతో విక్రయదారుడు రిజిస్ట్రేషన్ చేసేందుకు విముఖత చూపడంతో నరసరావుపేట ఎంపీని ఆశ్రయించడంతో పొలం రిజిస్ట్రేషన్ చేశారని వివరించారు. సమస్యను పరిష్కరించినందుకు ఎంపీ డబ్బులు అడగలేదు కాబట్టి తనకు 16 లక్షలు





ఇవ్వాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బెదిరిస్తున్నారని సాంబశివరావు, అతని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తాను కొనుగోలు చేసిన 6 ఎకరాలను కూడా గోపిరెడ్డి తన మనుషులతో కబ్జా చేశారని ఆరోపించారు. అక్రమ కేసులు పెట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోయారు. సాంబశివరావు కుటుంబసభ్యులతో మాట్లాడిన పోలీసులు న్యాయం చేస్తామని వారిని జీపులో ఎక్కించుకుని తీసుకెళ్లారు.

చైతన్యరథం

## ఉద్యోగం కోసం వేరే ఊరు వెళితే
# ఓటు తీసేయడం సరికాదు: నిమ్మగడ్డ

**గుంటూరు జిల్లా దుగ్గిరాలలో ఫారం-7**
**బాధితులతో కలిసి నిరసన ప్రదర్శన**
**అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పణ**



దుగ్గిరాల: సొంతూరులో ఓటుహక్కు వినియోగించుకోవాలని అందరికీ ఉంటుందని, ఉద్యోగం కోసం వేరే ఊరు వెళితే ఓటు తీసేయడం సరికాదని రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్, సిటిజెన్స్ ఫర్ డెమొక్రసీ సంస్థ ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన గుంటూరు జిల్లా దుగ్గిరాలలో పర్యటించారు. ఓట్ల జాబితాల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ ఎలుగెత్తారు. ఫారం-7 బాధితులతో కలిసి నిరసన ప్రదర్శన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.మన ఓటు మన హక్కు అంటూ ఫారం-7 బాధితులతో కలిసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ మాట్లాడుతూ, ఓటు హక్కుకు విఘాతం కలిగించేలా ఫారం-7 దరఖాస్తులు వస్తున్నాయని వెల్లడించారు. గంపగుత్తగా ఫారం-7 దరఖాస్తులు అప్‌లోడ్ చేసేవారిపై నియంత్రణ ఉండాలని నిమ్మగడ్డ సూచించారు. దుగ్గిరాలలో 23మంది స్థానికుల ఓట్లు తీసేయాలంటూ ఫారం-7 దరఖాస్తులు పెట్టారని ఆరోపించారు. ఫారం-7 దరఖాస్తులపై అధికారులకు ఫిర్యాదు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల తొలగింపుపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి లేఖ రాశానని తెలిపారు.

## రాష్ట్రంలో ఇసుక అక్రమాలపై హైకోర్టులో పిల్

అమరావతి: రాష్ట్రంలో ఇసుక అక్రమాలు, తవ్వకాల టెండర్ పొందిన కాంట్రాక్ట్ సంస్థ కాలపరిమితి ముగిసిన తరువాత కూడా యథేచ్ఛగా జరుగుతున్న ఇసుక తవ్వకాలపై హైకోర్ట్‌లో ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. వేల కోట్ల రూపాయల కుంభకోణం జరుగుతోందంటూ ఆధారాలతో సహా పిల్‌లో పిటిషనర్ వివరించారు. దండ నాగేంద్ర అనే వ్యక్తి తరపున హైకోర్ట్ న్యాయవాది వీవీ లక్ష్మీనారాయణ ఆ వ్యాజ్యం వేశారు. రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు చేపట్టిన జేపీ వెంచర్స్ సంస్థకు ఈ ఏడాది మే 2న కాంట్రాక్ట్ ముగిసినప్పటికీ ఇప్పటికీ కొనసాగించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సబ్ కాంట్రాక్టర్ టర్న్ కీ సంస్థ పేరిట తవ్వకాలు చేస్తున్నారంటూ బిల్లులను కూడా పిటిషన్‌లో చేర్చారు.

అక్రమ తవ్వకాల వల్ల నదీ ప్రవాహ దిశ మారుతుందని ఆందోళన వ్యక్తం చేసిన ఇన్లాండ్ వాటర్ వేస్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నివేదికను కూడా న్యాయవాది లక్ష్మీనారాయణ పిల్‌లో పొందుపరిచ్చారు. ఇసుక తవ్వకాలు ఆపివేయాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) ఆదేశించినా పట్టించుకోని ప్రభుత్వ తీరును న్యాయవాది వివరించారు. రాష్ట్రంలో నేటికీ జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను వీడియో క్లిప్పింగ్‌లు, ఫోటోలతో సహా పిటిషన్‌లో ప్రస్తావించారు. రాష్ట్రంలో జరుగుతున్న అక్రమ తవ్వకాల వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టులో వచ్చే వారం ఈ పిల్ విచారణకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పెన్షనర్ల హక్కుల కోసం కొత్త పార్టీ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ పేరుతో రాష్ట్రంలో కొత్త పార్టీ ఏర్పాటైంది. విశ్రాంతి తీసుకోవాల్సిన వయసులో పెన్షనర్ల హక్కుల కోసం రాజకీయ పార్టీ పెట్టి పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని విశ్రాంత ఐఏఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యం అన్నారు. రాజ్యాంగం అమలు చేసే వ్యక్తులు సరైన వాళ్లు అయితే అందరి హక్కులకు రక్షణ ఉంటుందన్నారు. వ్యవస్థలు సక్రమంగా నడిచినప్పుడు వ్యక్తుల స్వాతంత్ర్యం కాపాడబడుతుందన్నారు. పెన్షనర్ల హక్కులను ప్రస్తుత ప్రభుత్వం కాలరాస్తుందని, విశ్రాంతి తీసుకోవాల్సిన వయసులో రాజకీయ పార్టీ పెట్టి తమ హక్కుల కోసం పోరాడాల్సి వస్తోందని ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బరాయన్ అన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించారన్నారు. సకాలంలో పెన్షన్లు అందక విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ హక్కుల కోసం పోరాడేందుకు ఆంధ్రప్రదేశ్ పెన్షనర్స్ పార్టీ ఏర్పాటు చేశామని, రాబోయే ఎన్నికల్లో అన్ని అర్బన్ ప్రాంతాల్లో పెన్షనర్స్ పార్టీ పోటీలో ఉంటుందన్నారు. పెన్షనర్ల హక్కుల కోసం, యువత భవిష్యత్తు కోసం తమ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.

# ఈ సారి టీడీపీ - జనసేన ప్రభుత్వం ఖాయం: పవన్

అమరావతి: వచ్చే ఎన్నికల తరువాత తెలుగు దేశం- జనసేన పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. శనివారం నాడు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర విభజన జరిగిన సమయంలో అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో పార్టీ పెట్టానన్నారు. తాను పార్టీని నడపలేనని చాలామంది అన్నారన్నారు. 2019 నుంచి ఇతర పార్టీల నుంచి వస్తామన్న నాయకులను తీసుకుంటే.. ఇప్పుడు సొంతంగానే పోటీ చేసే వాళ్లమని.. కానీ ఇతర పార్టీల నుంచి నాయకులను తీసుకోలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 నుంచే దళిత సంఘాలు, బీసీల నాయకులతో తిరిగానని అన్నారు.

తెలంగాణలో రెండు ఎన్నికలు గెలిచిన బీఆర్ఎస్ మూడో ఎన్నికలకు వచ్చేసరికి పరిస్థితి మారిపోయిందని చెప్పారు. వెనుకబడిన వర్గాలు నిర్ణయాత్మక శక్తిగా మారాలని పిలుపునిచ్చారు. ఎన్నడూ అధికారం చూడని వారికి అధికారం ఇవ్వడమే నిజమైన సాధికారత అని తెలిపారు. తాను ఏదైనా మాటల్లో చెప్పనని.. నిలబడి చూపిస్తానని పవన్ అన్నారు. జనసేన కార్యకర్తలుగా ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నామని. ఎన్ని కష్టాలు ఎదురైనా నిలబడ్డామన్నారు. నిర్ణయాత్మక శక్తి ఉంటేనే ఏదైనా సార్థకమవుతుంది. విధానాలు రూపొందించే అధికారం రావాలి, బీసీ కార్పొరేషన్లకు కేటాయించిన నిధులు వారికే ఇవ్వాలి. ఎస్సీ, ఎస్టీ నిధులు వారికే వెళ్లాలి. ఎవరికైతే కేటాయించారో వారికే ఆ నిధులు



వెళ్లాలని పవన్ అన్నారు. పవన్ సమక్షంలో శనివారం పలు పార్టీలకు చెందిన నాయకులు జనసేనలో చేరారు. పార్టీలో చేరేందుకు చాలా మంది వస్తున్నారని.. వారందరికీ పవన్ ధన్యవాదాలు తెలిపారు.

# ఫారం-7 అప్లికేషన్లు గంపగుత్తగా తీసుకోవడానికి వీల్లేదని ఈసీ ఆదేశించింది

**టీడీపీ పోరాటంపై**
**ఈసీ స్పష్టత ఇచ్చిందన్న పయ్యావుల**

అనంతపురం: ఓట్లు తొలగించేందుకు ఫారం-7 అప్లికేషన్లు గంపగుత్తగా తీసుకోవడానికి వీల్లేదని ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలు.. తాము చేస్తున్న పోరాటంపై స్పష్టత ఇచ్చినట్లయిందని టీడీపీ సీనియర్ నాయకుడు, పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్ అన్నారు. అనంతపురంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పయ్యావుల మాట్లా డుతూ టీడీపీ ఓట్లు తొలగించాలని అధికారులపై వైకాపా నాయకులు తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నారని మండిపడ్డారు. ఓటు ఎక్కడ ఉండాలనేది ఓటరు హక్కు, రెండు ఓట్లు ఉంటే తప్పు అని ఆయన స్పష్టం చేశారు. ఫారం-7 అప్లికేషన్లు గంపగుత్తగా తీసుకోవడానికి వీల్లేదని నేడు ఎన్నికల సంఘం స్పష్టంగా ఉత్తర్వులు ఇచ్చింది. తప్పులు కళ్ల ముందే జరుగుతుంటే పరి




శీలకులు ఏం చేస్తున్నారు? టీడీపీ ఫిర్యాదులపై ఏం స్పందించారో వారేచెప్పాలి. నిష్పక్షపాతంగా పనిచేస్తే మేం ఫిర్యాదు చేయాల్సిన అవసరం వచ్చేది కాదు కదా? అని పయ్యావుల ప్రశ్నించారు. నాపై కేసులు పెట్టాలంటారు..ఏకేసైనా పెట్టుకోండి.తప్పుడు సమాచారం ఇచ్చిన విశ్వేశ్వరరెడ్డిపై వందకేసులు పెట్టాలి. అధికారులను ఎవరూ పని చేసుకోనివ్వటం లేదు. తహసీల్దార్లు, బీఎల్ఓ మీద చర్యలు తీసుకునే వరకు ఒత్తిడి చేస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 8మంది కలెక్టర్లు ఇలా నిబంధనలకు విరుద్ధంగా చేశారన్నారు. వీటిన్నింటిపై టీడీపీ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేసిందని తెలిపారు.సిటిజన్స్‌ఫర్ డెమోక్రసీ సంస్థలో సాక్షాత్తు రిటైర్డ్‌జడ్జిలు,ఐఏఎస్‌లు ఉన్నారన్నారు.తప్పులు ఎక్కడ జరుగుతాయో అక్కడ వారు విచారణ చేస్తారని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. ఓటమి భయంతోనే ఉరవకొండలో వైకాపా నేత విశ్వేశ్వర్‌రెడ్డి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉరవకొండలో ఓట్ల తొలగింపు దరఖాస్తులపై పయ్యావుల ఫిర్యాదు మేర కు ఫారం-7అప్లికేషన్లు గంపగుత్తగా సమర్పించకూడదని రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు ఇచ్చింది.

# రాష్ట్రానికి తుపాను ముప్పు

- **నేడు తుపానుగా మారనున్న తీవ్ర వాయుగుండం**
- **నేటి నుంచి మూడు రోజులు భారీ వర్షాలు**
- **5న నెల్లూరు, మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం**
- **142కి పైగా రైళ్లు రద్దు**

అమరావతి: ఆగ్నేయ బంగాళాఖాతంలో బలపడిన తీవ్ర వాయుగుండం ఆదివారం నాటికి తుపానుగా మారుతుందని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావం దక్షిణ కోస్తాంధ్రపై అధికంగా ఉంటుందని... ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరిపైనా తుపాను ప్రభావం ఉంటుందని పేర్కొంది. ఈ తుపాను 5వ తేదీన నెల్లూరు-మచిలీపట్నం మధ్య తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో 100 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, కుండపోత వర్షాలు కురుస్తాయని తెలిపింది. 3, 4, 5 తేదీల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తన బులెటిన్ లో స్పష్టం చేసింది. తుపాను ప్రభావంతో నెల్లూరు జిల్లాలో శనివారం నుంచే విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మైపాడు తీరంలో సముద్ర కెరటాల ఉధృతి పెరిగింది. దక్షిణ కోస్తాంధ్రపై తుపాను ప్రభావం తీవ్రంగా ఉంటుందని, 5న ఉత్తర కోస్తాంధ్రలో అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురుస్తాయమని పేర్కొంది. ఈ నేపథ్యంలో, దక్షిణ




మధ్య రైల్వే అప్రమత్తమైంది. 142కి పైగా ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసింది. మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేశారు. డిసెంబరు 3 నుంచి 6 వరకు రైళ్లను రద్దు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో రాకేశ్ వెల్లడించారు. రైళ్ల రద్దు విషయాన్ని ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. తుపానుగా మారిన తరువాత దాన్ని 'మిచౌంగ్' అని పిలుస్తారు. ఈ పేరును మయన్మార్ సూచించింది. మిచౌంగ్ అంటే 'శక్తిమంతుడు' అని అర్థం.

# పోలీసులను అడ్డు పెట్టుకుని నన్ను చంపేందుకు కుట్ర

## సీఎం జగన్‌పై బీటెక్ రవి సంచలన వ్యాఖ్యలు

కడప: సీఎం జగన్ తనను పోలీసులతో కిడ్నాప్ చేయించి, చంపించేందుకు కుట్ర చేశారని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి ఆరోపించారు. నవంబరు 14న ఓ కేసులో పోలీసులు తనను అరెస్ట్ చేసిన తీరు దారుణమని అన్నారు. రాజకీయ కక్షలతోనే పోలీసులతో ఇలాంటి దుశ్చర్యకు ఒడిగట్టారని బీటెక్ రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీటెక్ రవికి కోర్టు బెయిల్ మంజూరు చేయటంతో బయటకు వచ్చిన ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. తన అరెస్ట్‌పై న్యాయపోరాటం చేస్తానని వెల్లడించారు.

నన్ను అరెస్ట్ చేసింది విమానాశ్రయం వద్ద జరిగిన ఘటనలో. ఆ వ్యవహారం జరిగి కూడా 10 నెలలు అవుతోంది. నోటీసులు ఇస్తే నేనే లొంగిపోతానని కూడా పోలీసులకు చెప్పాను. కానీ వాళ్లు... అదేమీ అవసరం లేదు సర్.. ఇది స్టేషన్ బెయిల్ కేసేనని తేలిగ్గా చెప్పారు. నేను పాస్‌పోర్టు తీసుకునే సమయంలో ఈ కేసు అడ్డం వచ్చింది. దాంతో కోర్టుకు వెళితే, పోలీసులు కూడా ఇది 353 సెక్షన్ కేసేనని చెప్పారు. ఆ లెక్కన విమానాశ్రయం వద్ద ఘటన పెద్ద విషయం కాదు. సీఎం జగన్ కు మాతో ఇబ్బందిగా ఉంది. ఇటీవలే నియోజకవర్గంలో టీడీపీ ఆఫీసు ప్రారంభించాం. ఇది జగన్ కు ఆగ్రహం తెప్పించింది. దాంతో మమ్మల్ని అడ్డు తొలగించుకునేందుకు పోలీసులను అడ్డంపెట్టుకుని జగన్ పన్నిన ప్లాన్ ఇది" అని రవి ఆరోపించారు.

పోలీసులు నిజంగా చట్టానికి లోబడి నన్ను అరెస్ట్ చేసి ఉంటే కనీసం కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని బీటెక్ రవి అన్నారు. నన్ను అదుపులోకి తీసుకున్న తర్వాత నా గన్ మెన్, నా డ్రైవర్, నా మనుషుల సెల్ ఫోన్లు స్విచాఫ్ చేయించి రెండు గంటల పాటు వాహనాల్లోనే కూర్చోబెట్టారు అని వెల్లడించారు. మనం ఏదైనా సమస్య వస్తే పోలీసుల వద్దకు వెళతాం... కానీ పోలీసులే నన్ను కిడ్నాప్ చేసి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించారని బీటెక్ రవి అన్నారు. నా అదృష్టం బాగుండి, విధిలేని పరిస్థితుల్లో మమ్మల్ని వదిలిపెట్టారు అని వివరించారు.

రెండున్నర గంటల పాటు సాగిన విచారణలో తనను ఎవరూ చిత్రహింసలు పెట్టలేదని, తనను ఎవరూ టచ్ చేయలేదని స్పష్టం చేశారు. అయితే, కళ్లకు గంతలు కట్టి, తనను ఎవరు విచారిస్తున్నారో తెలుసుకునే వీల్లేకుండా చేశారని బీటెక్ రవి వెల్లడించారు. వైఎస్ వివేకా కుమార్తె సునీత గురించి తనను ప్రశ్నించారని తెలిపారు. చంద్రబాబు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా... సునీతకు కూడా న్యాయవాదేనని పేర్కొన్నారు. సునీతను రాజకీయాల్లోకి రావాలంటూ నువ్వొక వైపు, సిద్ధార్థ లూథ్రా మరోవైపు ప్రయత్నం చేస్తున్నారట కదా... మర్యాదగా నిజం చెప్పు... లేకపోతే నిన్ను షూట్ చేయమని మాకు ఆర్డర్స్ ఉన్నాయి అని బెదిరించారు. సీఎంపైనే పోటీ చేసేంతటివాడివా... నియోజకవర్గంలో ఆఫీసులు కూడా తెరుస్తున్నావంట... నిన్ను షూట్ చేస్తే దిక్కెవరు? అని కూడా మాట్లాడారు. బీజేపీతో పొత్తు కోసం అమిత్ షాతో సీఎం రమేశ్ మధ్యవర్తిత్వం చేస్తున్నాడట కదా అని కూడా ప్రశ్నించారు. చంద్రబాబుతో, లోకేశ్ తో నేను ఏవైనా కీలక విషయాలు మాట్లాడానా అనేదాని కోసం నా ఫోన్ డేటా అంతా ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. చివరికి నా వేలిముద్రలు కూడా తీసుకున్నారు" అని బీటెక్ రవి వివరించారు.

# మచిలీపట్నానికి పట్టిన పీడ పేర్ని నాని



- పోర్టు కడుతున్నామనే పేరుతో దోపిడీ
- రాజ్యాంగేతర శక్తిగా నాని కుమారుడు
- మెడికల్ కాలేజీ నిర్మాణంలో అవినీతి
- సాల్ట్ ఫ్యాక్టరీ భూములు కొట్టేసే ప్రయత్నం
- పేర్నీ నానిపై కొల్లు రవీంద్ర ఫైర్

మచిలీపట్నం, చైతన్యరథం: మాజీమంత్రి పేర్ని నానిపై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర మండిపడ్డారు. సామాజిక యాత్ర చేసే అర్హత మీకు ఉందా అని ప్రశ్నిస్తే ఫ్రస్టేషన్ తో తనను వ్యక్తిగతంగా దూషించడమే కాక, తన చదువుగురించి, తన కుటుంబం గురించి అవాకులు చవాకులు పేలుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొల్లు రవీంద్ర శనివారం మచిలీపట్నంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆ సమావేశంలో పేర్నీ నానిని ఉద్దేశించి "నా చదువు గురించి నీకు ఏదైనా అపోహ ఉంటే రా ఎక్కడికి రమ్మంటే అక్కడికివస్తా, నా చదువు, నీ చదువు, నీ కొడుకు చదువు గురించి చర్చిద్దాం. నేను ఏమి చదివానో ఎక్కడ ఏం పని నేర్చుకున్నానో, అలాగే నువ్వు ఏమి చదివావో.. నీ సంపాదన ఎంతో.. నీ కథ మొత్తం చేర్చించేందుకు నేను రెడీ. నీకు లాగ గాలికి తిరగలేదు, తండ్రి బతుకుండగానే ఎమ్మెల్యే పదవికి అప్లికేషన్ పెట్టు కోలేదు. రూపాయ అభివృద్ధి నిధులు తీసుకురాలేని నువ్వు కూడా నా గురించి మాట్లాడుతుంటే నీ వెనకవున్న వాళ్ళే నవ్వుకుంటున్నారు పేర్ని నాని. ఎంపీనైనా బందరులో పనిచేయనించావా, కనీసం బందర్ ఎంపీ ఎవరో కూడా ఇక్కడ ప్రజలకు తెలీని పరిస్థితి. 2014 లో పోర్ట్ మొదలెట్టకపోతే ముక్కు నెలకు రాస్త అన్నావు, ఎం చేసావు సిగ్గు లేకుండా అబద్దాల బ్రతుకుతో ఇంకా మాట్లాడుతున్నావు. ఇప్పుడు పోర్ట్ పేరుతో లోన్‌లు తీసుకుని పబ్బం గడుపుకుంటూ, పోర్టులో మట్టి వేసి బిల్లులు చేసుకుంటూ, పోర్ట్ పని చేస్తున్నా అని ప్రచారం చేసుకుంటున్నావు. పోర్ట్ పేరుతో సముద్రపు మట్టిని తరలించి సొమ్ము చేసుకుంటున్నావు. ఫిషింగ్ హార్బర్ గురించి మాట్లాడే దమ్ముందా, పోర్టులో డ్రెడ్జింగ్ పేరుతో బిల్లులు చేసుకున్నావు, కాంట్రాక్టర్ మాత్రం బిల్లులు ఇవ్వలేదని పనులు ఆపేసాడు, అంత మాయ చేస్తూ నీతిమంతునిలా మాట్లాడుతున్నావు. హర్బరులో బోట్ కాలిపోతే ఒక రూపాయయినా నీవు గానీ, నీ పార్టీగానీ సహాయం చేశారా. పోర్ట్ పనుల మీద ఎన్ని బిల్లులు విడుదల చేసుకున్నారో, పోర్టులో ఎంత పని చేసారో శ్వేతపత్రం విడుదల చేసే దమ్ముందా. పోర్ట్ సిస్టం మొత్తం మర్చి స్ట్రక్చరల్ బ్రేక్ వాటర్ వేయాల్సి ఉంటే రాళ్ళూ తెచ్చి పోసేస్తున్నారు. మీరు చేసిన పని అంత బూడిదలో పోసిన పన్నీరే. కేవలం లోన్లు కొట్టేయడానికి పోర్ట్ నిర్మాణం పేరు పెట్టుకున్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా ఏమి చేయకుండా ఎన్నికలు వస్తున్నాయి అని షో ఆఫ్ చేస్తున్నారు. ఏ అధికారం ఉందని నీ కుమారుణ్ణి ప్రభుత్వ కార్యక్రమాల్లో కుర్చోపెడుతున్నావు. ప్రజలు మిమ్మల్ని గెలిపిస్తే మీ అధికారాలు మీ కుమారునికి ధారపోసి ప్రజలమీదకి వదిలేసారు, అతనేమో అమాయక ప్రజలపైన, బాధితుల పైన అక్రమ కేసులు పెట్టించి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్నాడు. మచిలీపట్నాన్ని ఒక అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుస్తున్నావు. ఎక్కడ చుసిన గంజాయి దొరుతుందని ప్రజలు అంటున్నది వాస్తవం కదా. ఏలూరు కలెక్టర్‌పై మాట్లాడుతున్నావు. కొల్లేరులో చేపల చెరువుల కోసం అతన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నావు, నీ మాట వినకపోయేటప్పటికీ అతన్ని బదిలీ చేయించాలని చూస్తున్నావ్. ఒకసారి సీఎంఓకి వెళ్లినా అక్కడ నీ పప్పులుడకలేదు, ఇప్పుడు ఏదో ప్రజలను ఉద్ధరిస్తున్నా అన్నట్లు అతని మీదా వాగుతున్నావు అని ప్రజలకు తేలీదనుకున్నావా పేర్ని నాని. సామజిక న్యాయం గురించి నీకు, నీ పార్టీకి మాట్లాడే అర్హత ఎక్కడ వుంది? మచిలీపట్నంలో సామజిక న్యాయం చేస్తూ బొర్రా వెంకటస్వామి, వడ్డీ రంగారావు, కొనకళ్ల నారాయణ రావు, బచ్చుల అర్జునుడు, నరసింహ రావు ఇలా అనేకమంది వెనుకబడిన తరగతుల వారికి అవకాశం ఇచ్చింది తెలుగుదేశం పార్టీ. కానీ మీరు కేవలం ఒకేఒక్క కుటుంబం పేర్ని కుటుంబం తప్ప వేరే ఒక్కరికి అవకాశం ఇచ్చారా పేర్ని నాని. దీనికి సమాధానం చెప్పు. ఇంకా ఏ మొహం పెట్టుకుని సామజిక న్యాయం అని మాట్లాడుతున్నారు. మునిసిపాలిటీల్లో బీసీకి పదవులు ఇచ్చి అధికారాలు మీరే అనుభవిస్తున్నారు. ఇంకా నిధులగురించి మాట్లాడుతున్నారు. మునిసిపాలిటీకి ఒక్క రూపాయి అయినా అదనంగా నిధులు తీసుకొచ్చారా ? దామాషా ప్రకారం నిధులు వస్తాయి అని చెపుతున్నారు, ఇక ఎమ్మెల్యే గా మీరెందుకు. మా హయాంలో అమృత్ పథకం ద్వారా డ్రైనేజీలకు 100 కోట్లు నిధులు తెచ్చాం, పనులు చేశాం. కానీ వాటిని ఎందుకు కొనసాగించలేదు, చేతకాక అని ఒప్పుకో.. అంతే కానీ చేతకాని మాటలన్నీ చెప్పి మాయ చేసే ప్రయత్నం ఎందుకు? మెడికల్ కాలేజీ మేము తెచ్చాం అంటున్నావు ? మెడికల్ కాలేజీ బందరుకు కావాలని నీవు ఒక్క లేఖ అయినా రాసావా? మెడికల్ కళాశాల నిర్మాణం లో కూడా 8 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని కాగ్ చెప్పడం మీ అవినీతి పనితనానికి నిదర్శనం. భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనానికి ఆంధ్ర బ్యాంకు వారు 40 కోట్లు నిధులు ఇచ్చి నిర్మాణం చేపట్టడానికి సిద్ధమైతే మున్సిపాలిటీ అనుమతులు ఇవ్వకుండా వేధిస్తూ ఆ స్థలంలో మీ పార్టీ భవనం నిర్మించుకుంటున్నావు.

స్వాతంత్ర్య సమర యోధుడు పట్టాభి సీతారామయ్య గారి జీవిత చరిత్ర పుస్తకంలో ఒక చరిత్ర హీనుడిగా పేర్ని నాని పేరు మిగిలిపోతుంది. అంబేద్కర్ భవన్ నిర్మాణం కోసం ఆ రోజు మేము అధికారంలో ఉండగా 5 కోట్లు నిధులు ఇచ్చి శంకుస్థాపన చేస్తే మీరు వచ్చి దాన్ని ఆపేసారు, ఆ నిధులు ఏంచేసారు చెప్పండి.

ఫౌండ్రిలో కూర్చొని మునిసిపల్ అజెండా తయారు చేసారని మా మామగారు నరసింహ రావు గురించి సిగ్గులేకుండా మాట్లాడుతున్నావ్. అబద్దాలు చెప్పేందుకు కూడా హద్దుండాలి. నీ కొడుకు నువ్వు చేసే పనులు మేము చేశామని, మీరు ఇంట్లో కూర్చొనే మున్సిపాలిటీని పాలించినట్లు అందరూ అలాగే వుంటారను కుంటున్నావు. నరసింహ రావు బందరులో మొట్టమొదటిసారిగా సిమెంట్ రోడ్ లు వేశారు, డిఎఫ్ ఐ డి, నిధులు తెచ్చారు, బందర్ మొత్తం కరెంటు ఐరన్ పోల్స్ తీసేసి సిమెంట్ పోల్స్ వేశారు, చుట్టూ పక్కల కాలనీలు డ్రైవర్స్ కాలనీ, నవీన్ మిట్టల్ కాలనీ అన్నీ అయన నిర్మించినవే. పొలాటి తిప్పా, పల్లె తుమ్మల పాలెం, కోన గ్రామాల ప్రజలకు ఎటువంటి పనులు లేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం తో మాట్లాడి అక్కడ సాల్ట్ ఫ్యాక్టరీ నిర్మించి 4 వేల కుటుంబాలకు జీవనాధారం చూపించారు, మీరేం చేసారు? ఆ భూములు కొట్టేసేకి ప్రయత్నం చేస్తున్నారు. రంజిత్ బాషా కలెక్టర్ హయాంలో 6 వేల ఎకరాల సాల్ట్ ఫ్యాక్టరీ భూములు దోచుకునేందుకు జగన్ మోహన్ రెడ్డి కళ్ళు పడ్డాయి. అందుకే ఆరోజే మేము దీనిపై నిరసన తెలియచేశాం. ఇప్పుడు రాజబాబు కలెక్టర్ చేత 6,505 ఎకరాలు ఏపీ మారిటైం బోర్డు కు గ్రీన్ ఫీల్డ్ పేరుతో ముందస్తుగా ఈ భూమిని దారాదత్తం చేయిస్తున్నావు. దీనిపై ప్రజలకు ఏం సమాధానం చెబుతావు పేర్ని నాని? ఈ భూమి పూర్తి సి.ఆర్.జడ్. భూమి అని మీరె చెబుతారు మళ్లి మీరే దీన్నీ గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ కోసం అని మభ్యపెడుతున్నారు. దీనివల్ల 4 వేల కుటుంబాలు రోడ్డు న పడే పరిస్థితి వుంది. సాల్ట్ ఫ్యాక్టరీ వారి లీజ్ పూర్తి అయితే మరొక్కరికి లీజ్ కు ఇవ్వడమో, లేదా వారినే కొనసాగించడమే చేయాలి కానీ ఈ భూములు లాగేసుకుని దాని పై ఆధార పడి బ్రతికె వారిని రోడ్డున పడేయడమే నా మీ అభివృద్ధి, సామాజిక న్యాయం అని ప్రశ్నిస్తున్నా. దీనిని ఇంతటితో వదలం. రేపు వీటన్నిటిపైనా ఎంక్వయిరీ జరుగుతుంది, దోషులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం" అని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# మేనమామను అంటూనే నమ్మించి గొంతు కోసిన జగన్ రెడ్డి

**- ఎస్సీలపై నాలుగున్నరేళ్లలో దాదాపు 6 వేలకు పైగా దాడులు జరిగాయి**

**- జగన్ పాలనలో దళితులపై జరిగినన్ని దాడులు, దౌర్జన్యాలు, హత్యలు ఎన్నడూ జరగలేదు**

**- దళిత శంఖారావం సభలో ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్.ఎస్. రాజు**



చిత్తూరు (చైతన్యరథం): ఎన్నికలకు ముందు దళితులకు మేనమామలా ఉంటానని నమ్మించి ఎస్సీల ఓట్లతో అధికారంలోకి వచ్చాక తన నిజస్వరూపం చూపించి జగన్ దళితుల్ని మోసం చేశాడని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్.ఎస్ రాజు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో నిత్యం దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, హత్యాచారాలు ధమనకాండలు, దళిత వ్యతిరేఖ నిర్ణయాలకు నిరసనగా ఎమ్.ఎస్ రాజు ఆధ్వర్యంలో తలపెట్టిన దళిత శంఖారావం కార్యక్రమం ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన పార్టీ కార్యాలయంలో దళిత శంఖారావం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.ఎస్ రాజు మాట్లాడుతూ... స్వాతంత్ర్య ఆంధ్రప్రదేశ్‌లో జగన్ పాలనలో దళితులపై జరిగినన్ని దాడులు, దౌర్జన్యాలు, హత్యలు ఎన్నడూ జరగలేదన్నారు. "ఎస్సీలపై ఈ నాలుగున్నరేళ్లలో దాదాపు 6 వేలకు పైగా దాడులు జరిగాయి. రాష్ట్రంలో దళితులపై రోజుకో దాడి నిత్యకృత్యమైంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం దళితులపైనే ఉపయోగిస్తూ చట్టాన్ని దుర్వినియోగం చేశారు. దేశంలోని అణగారిన వర్గాలైన ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కోసం ఎన్నో పోరాటాలు చేసి 1989 లో అట్రాసిటీ చట్టాన్ని సాధించుకుంటే ఆ చట్టాన్ని దళితులపైనే ప్రయోగిస్తున్నారు. నాలుగేళ్లలో జగన్ రెడ్డి దళితులకు చేసిన న్యాయం కంటే అన్యాయమే ఎక్కువ. జగన్ రెడ్డి తన ప్రభుత్వ ప్రచార ఆర్భాటాలకు ఖర్చు పెట్టినన్ని డబ్బులు కూడా దళితుల కోసం ఖర్చు చేయలేదు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో కనీసం ఒక్కరికైనా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు గానీ స్వయం ఉపాధి యూనిట్లు గాని ఇవ్వలేదు. టిడిపి హయాంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా..... భూమిలేని ఎస్సీలకు రూ.135 కోట్లు ఖర్చుపెట్టి 3,000 ఎకరాల భూములు కొని అందజేశాం. రైతులకు ట్రాక్టర్లు, నిరుద్యోగ ఎస్సీ యువతకు పవర్ ఆటోలు, జేసీబీలు, ప్రొక్లైన్లు ఇచ్చాం. డ్రైవింగ్ లైసెన్సు ఉన్నవారికి ఇన్నోవా, ఇటియోస్ కార్లు ఇచ్చాం. కులాంతర వివాహాలు చేసుకున్న 1888 మందికి రూ.75 వేలు చొప్పున ఆర్ధిక సాయం చేశాం. నాలుగేళ్లలో దళితులకు ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేసే ధమ్ము, ధైర్యం ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ఉందా? ఎన్టీఆర్ విదేశీవిద్య, అంబేద్కర్ ఓవర్సీస్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ వంటి పథకాలు రద్దు చేసి దళితుల విద్యార్థులు భవిష్యత్తు గండి కొట్టారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఋణాలు కూడా రద్దు చేశారు. వేలాది ఎకరాల దళితుల అసైన్డ్ భూములు లాక్కున్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఈ రాష్ట్రంలో దళితులపై దాడి జరిగని రోజు లేదు. 2024లో జరిగే ఎన్నికల్లో జగన్ కు దళితులే తగిన బుద్ధి చెబతారు." అని ఎమ్.ఎస్ రాజు ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మురళి మోహన్, ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు పీటర్, మాజీ మేయర్ హేమలత, రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, ఎస్సీసెల్ స్టేట్ సెక్రటరీ కార్పొరేటర్ అశోక్, టీడీపీ సీనియర్ నాయకులు గురజాల చిన్నకేశవుల నాయుడు, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధక్ష్యుడు దశరథ్, పలమనేరు కౌన్సిలర్ నాగరాజ్, స్టేట్ ఎస్సీ సెల్ సెక్రటరీ మీరా, ఇంకా వివిధ విభాగలలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# జగన్ చెర నుండి రాష్ట్రాన్ని, ప్రజలను విడుదల చేయాలి

- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు
- నియోజకవర్గం టీడీపీ-జనసేన విస్తృతస్థాయి సమావేశం
- నేడు ప్రతి బూత్‌లలో ఓటర్ స్పెషల్ క్యాంపైన్

**వేమూరు (చైతన్యరథం) :** జగన్ చెర నుండి రాష్ట్రాన్ని, ప్రజలను విడుదల చేయాలని మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వేమూరులో జరిగిన వేమూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ-జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, తదనంతర పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించేందుకు వేమూరు లోని ఎన్టీఆర్ పురవేదిక వద్దా వేమూరు నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజాధనాన్ని వైసీపీ నేతలు దోపిడీ చేయడం, ఓటర్ వెరిఫికేషన్, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర వేమూరు నియోజకవర్గ, తెలుగు దేశం పార్టీ-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**మాజీ మంత్రి నక్కా ఆనందబాబు మాట్లాడుతూ..** జగన్ చెర నుండి రాష్ట్రాన్ని, ప్రజలను విడుదల చేయాలి తెదేపా విస్తృత సమావేశం లో పిలుపు నిచ్చారు. వైసీపీ ప్రభుత్వం సాగిస్తున్న నిర్బంధకాండ పైన ఒకవైపు పోరాటం చేస్తూనే మరోవైపు ఎన్నికలకు సమాయత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి నేత, కార్యకర్త ప్రతిరోజూ పార్టీ కోసం పని చేయాలని, ప్రజల మధ్యే ఉండాలని పిలుపునిచ్చారు. పిచ్చి జగన్ రెడ్డి ఏదైతే జరగకూడదని భయపడ్డాడో.. అది జరిగిందని, టీడీపీ జనసేన కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాయని, అయితే ఈ పొత్తును చెడగొట్టేందు సైకో జగన్రెడ్డి కుట్రలు చేస్తున్నారని, పేటీయం. బ్యాచ్ చేత సోషల్ మీడియాలో దొంగ ఖాతాలు సృష్టిం చి తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని, టీడీపీ శ్రేణు లంతా ఈ ప్రచారం పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. డిసెంబర్ 2వ తేదీ శనివారం మరియు నేడు (ఆదివారం) ఓటర్ స్పెషల్ క్యాంపైన్ ప్రతి బూత్‌లలో జరుగుతుందన్నారు. కావున వేమూరు నియోజకవర్గం లోని ప్రతి బూత్ ల లోని బూత్ ఇంచార్జి లు, యూనిట్, క్లస్టర్ ఇంచార్జ్ లు ఈ 2 రోజులు ఈ సదవకాశం వినియోగించుకొని అందరు బిఎల్ఏలు పోలింగ్ కేంద్రంలో ఉండి ప్రతి ఓటు తీసివేయుటకు, చేర్చుటకు ఉపయోగించుకోవాలి. ఈ రెండు రోజులు ప్రతి బిఎల్ఏ పర్యవేక్షణ చేస్తూ ఎన్ని ఫారం 6 మరియు ఫారం 7 పెట్టాడు అనే సమాచారం సేకరణ చేయాలి. ఓటర్ లిస్టును జాగ్రత్తగా పరిశీలించి దొంగ



ఓట్లు ఉంటే గుర్తించాలని, తొలగించిన ఓట్లను తిరిగి చేర్పిం చాలని చెప్పారు.

**సైకో జగన్ అనే రాక్షసుడు కాదు పిచ్చోడుతో పోరాడుతున్నాం..**

సైకో జగన్ పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉంది. ప్రజల్లోకి వెళదాం, ప్రజాచైతన్యం తీసుకొద్దాం". రాష్ట్రాన్ని ముక్కలు ముక్కలుగా చేసే దిశగా సాగుతున్న ముఖ్యమంత్రి జగన్రెడ్డి దురాగతాన్ని నిరోధించటానికి జనసేనతో కలిసి పోటీ చేయటం అవసరమని స్పష్టం చేశారు. బాబుష్యూరిటీ-భవిష్యత్తు కు గ్యారెంటీ, ఓటర్ లిస్టుల సవరణ, నిజం గెలవాలి, సంస్థాగత నిర్మాణం విషయాలపై సుదీర్ఘంగా పార్టీ నాయకులు చర్చిం చారు. జగన్ వచ్చే ఎన్నికల్లో ఓడిపోతే మళ్ళీ జైలుకే పరిమితం అవుతారని చంద్రబాబుపై దుష్ట ఆలోచన చేసి అవినీతి మరకలు అంటించి జైల్లో పెట్టారు. జనసేన టీడీపీ కలిసి రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుకు వెళ్తాము. పిచ్చి పట్టిన వ్యక్తి పరిపాలన చేస్తున్నారు. పిచ్చి పట్టిన వాడిని తరిమి తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రజలపై, కార్యకర్తలపై ఉందన్నారు. ఇందులో భాగంగా వివిధ స్థాయిల్లోని తెలుగుదేశం పార్టీ నేతలు-జనసేన పార్టీ సమన్వయంతో పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్ళి పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో వివిధ పథకాల కింద ప్రతి కుటుంబానికి లభించే లబ్ధిని వివరించి ఆ మేరకు చంద్రబాబు సంతకంతో కూడిన ఒక గ్యారంటీ బాండు ను అందించాలి. ఈ కార్యక్రమాలన్నింటిని విజయ వంతం చేయాలని తెదేపా-జనసేన విస్తృత సమావేశం పిలుపునిచ్చారు.

# పేర్ని నాని.... ఓ సురభి డ్రామా ఆర్టిస్ట్

- బీసీ నేత కొల్లు రవీంద్రపై పేర్ని వ్యాఖ్యలు దురహంకారమా, బీసీలపై అక్కసా...
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్ర కుమార్

**విజయవాడ (చైతన్యరథం):** పేర్నినాని ఓ సురభి డ్రామా ఆర్టిస్ట్ అని, పేర్నినాని పొరపాటున కూడా ఒక్క నిజం చెప్పరని... దేవుడిచ్చిన శాపము ఏమోగానీ ఆయన నోటి వెంట అన్ని అబద్ధాలు వస్తాయని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొత్త నాగేంద్రకుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధాలతో మేడ కట్టడం పేర్నినానికి తెలిసినంతగా మరోకరికి తెలియదన్నారు. మదర్సాల స్థలంపై మాజీ మంత్రి పేర్నినాని చేసిన వ్యాఖ్యలను ముస్లిం సమాజం ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాయని, బందరు పోర్టు భూముల ల్యాండ్ పూలింగ్ విషయంలో నాని చేసిన అబద్ధపు ప్రచారాన్ని ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. కొల్లు రవీంద్ర హయాంలో ప్రారంభమైన పనులను నిలిపివేసి కమీషన్ల కోసం కాంట్రాక్టర్ ను మార్చేసి దోచుకుంటున్నారని అన్నారు. బీసీ సంక్షేమం గురించి పేర్ని నాని మాటలు వింటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంటుందన్నారు. వైసీపీ సామాజిక సాధికారిక బస్సుయాత్రను రాష్ట్రంలో బీసీలు బహిష్కరిస్తే, మీరు కిరాయికి మనుషులు తెచ్చుకొని జరిపిస్తున్నారని మీ నాయకులే వాపోతున్న వైనం మీకు కనిపించట్లేదా అని కొత్త నాగేంద్రకుమార్ ప్రశ్నించారు. బీసీ నాయకుడిగా ఉన్న కొల్లు రవీంద్రకు ప్రజల



నుంచి వస్తున్న గుర్తింపును తట్టుకోలేక పేర్నినాని ఆయనపై అవాకులు, చవాకులు పేలుతున్నారని అన్నారు. 2004కు ముందు తాను ఉపయోగించే కారును ఎక్కడ ఫైనాన్స్ కంపెనీ వారు సీజ్ చేస్తారేమో అని భయపడుతూ తిరిగిన వ్యక్తి... నేడు జిల్లాలో టాప్ 20 మంది ధనవంతుల లిస్టులో ఒకడిగా ఎలా నిలిచారు? ఎంతటి అవినీతికి పాల్పడితే ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నారో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ మోకా భాస్కరరావు హత్య నేరాన్ని బీసీ నాయకుడైన కొల్లు రవీంద్ర పై మోపి జైలుకు పంపిన వ్యక్తి పేర్నినాని అన్నారు. కొల్లు రవీంద్ర హయాంలో మచిలీపట్నంలో మంచినీటి సమస్య రాకూడదని 9 రిజర్వాయర్లు,2 ఫిల్టర్ బెడ్స్ 70 శాతం పూర్తిచేస్తే... అనంతరం అధికారంలోకి వచ్చిన పేర్నినాని ఇంత వరకు ఒక్క శాత పనులు కూడా ముందుకు జరగలేదన్నారు. బీసీలపై నోరుపారేసుకోవడం, బీసీలపై అబద్ధపు ప్రచారాలు చేయడం ఇకనైనా మానుకోమని నాగేంద్ర కుమార్ హితవు పలికారు.

# జిల్లాకు చేసిందేమీ లేదు..

- సామాజిక యాత్ర ఎవరి కోసం చేశారు?
- బడుగు బలహీన వర్గాల ద్రోహి జగన్ రెడ్డి
- వీరంకి వెంకట గురుమూర్తి



**పామర్రు (చైతన్యరథం):** బందరును దోచుకోవడం తప్ప.. చేసిన అభివృద్ధి గానీ, మేలు గానీ చేయని ఏకైక నాయకుడిగా పేర్ని నాని చరిత్ర సృష్టించాడని తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. తోట్లవల్లూరులోని స్వగృహంలో మీడియాతో మాట్లాడుతూ... సామాజిక బస్సు యాత్ర తుస్సు మనడంతో ఆ అక్కసు మొత్తం తెలుగుదేశంపై చూపుతున్నారు. సామాజిక యాత్రను జగన్ రెడ్డి సొంత వర్గం హైజాక్ చేసింది. రాష్ట్రంలో బడుగు బలహీనవర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులపై జగన్ రెడ్డి బ్యాచ్ పెత్తనం చెలాయించడం కనిపించడం లేదా? తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పోర్టు కట్టేందుకు స్థల సేకరణ, నిధుల కేటాయింపు జరిగింది. పనులు మొదలయ్యాయి. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మరోసారి శంకుస్థాపన చేయడం తప్ప.. నాలుగున్నరేళ్లలో సాధించిందేంటి? సొంత జిల్లాకు, సొంత నియోజకవర్గానికి జగన్ రెడ్డి చేస్తున్న మోసాన్ని ప్రశ్నించలేని మొద్దు సన్నాసి అవసరమా? చంద్రబాబు చేసిన పనుల్ని, కంపెనీల్ని మీ ఖాతాలో వేసుకోవడానికి కాస్తైనా సిగ్గుపడు. సిగ్గులేని మాటలు మాట్లాడడం మాని.. ముందు అభివృద్ధి గురించి, సంక్షేమం గురించి మాట్లాడగలవా? కొడుక్కి సీటివ్వమని జగన్ రెడ్డిని దేబిరించి మెడపట్టి గెంటేయడం వాస్తవం కాదా? కౌన్సిలర్గా కూడా పనికిరాని నీ కిట్టాని ఎమ్మెల్యే చేయాలనే తపనతో స్థానిక నాయకుల్ని, ప్రజల్ని వేధిస్తున్న ఘటనలన్నీ ప్రజలు చూస్తున్నారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

# సమస్యల సాధనకై ఐక్యంగా ఉద్యమించండి !

- సర్పంచులకు వై.వి.బి రాజేంద్రప్రసాద్ పిలుపు

**తిరుపతి (చైతన్యరథం):** సమస్యల సాధనకై ఐక్యంగా పోరాటం చేయాలని రాష్ట్రంలోని సర్పంచులకు ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్, ఏపీ సర్పంచుల సంఘం రాష్ట్రం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వై.వి.బి మాట్లాడుతూ... "రాష్ట్రంలోని 12918 గ్రామాలలో ఉన్న 3 కోట్ల 50 లక్షలమంది గ్రామీణ ప్రజలు ప్రస్తుతం త్రాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు, శానిటేషన్ వంటి సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నేడు గ్రామాల్లో అభివృద్ధి స్తంభించిపోయిందని, గ్రామాల నుంచి అనేక మంది ఉపాధి కోసం పట్టణాలకు తరలిపోతున్నారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గ్రామాలు శిథిలమైపోయి, పల్లెలు కన్నీరు పెడుతున్నా యని, ఈ దుస్థితికి కారణం రాష్ట్ర ప్రభుత్వమేనని రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు.

**మా 16 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి : వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు ఏపీ సర్పంచుల సంఘం రాష్ట్రం అధ్యక్షురాలు**

నిధులు లేక గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడం లేదని,



ప్రజలకు త్రాగునీరు ఇవ్వడం లేదని, రోడ్లు వెయ్యడం లేదని, గ్రామీణ ప్రజలు మా సర్పంచ్లను తిడుతున్నారని, కానీ అందుకు బాధ్యులు మా సర్పంచులు కాదనే విషయాన్ని ప్రజలు గ్రహించాలి. అని వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు పిలుపునిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం తమ సర్పంచుల ఖాతాల నుంచి డబ్బును ఇతర ఖాతాలకు దారి మళ్లించిందన్నారు. తమ 16 డిమాండ్ల సాధన కోసం రాజీలేని పోరాటం చేయాలని నేడు భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని ముందుకు వెళ్తామన్నారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి పంచాయతీ రాజ్ ఛాంబర్, ఏపీ సర్పంచుల సంఘాలకు చెందిన జిల్లా, రాష్ట్ర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జగన్ పాలనలో గిరిజనులపై దాడులు, దౌర్జన్యాలు తప్ప సంక్షేమం లేదు

- గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. శ్రీను నాయక్



**గుంటూరు (చైతన్యరథం):** వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నర పాలనలో రాష్ట్రంలో దాడులు, దౌర్జన్యాలు, అఘాయిత్యాలు, కుంభకోణాలు తప్ప సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ చేయలేదని యం. శ్రీను నాయక్ వైసీపీ ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారం చలాయిస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క రోజు సంక్షేమం అభివృద్ధి కోసం ఆలోచన చేయలేదని, రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై దాడులు దౌర్జన్యాలు చేస్తూ అరాచక పాలన కొనసాగిస్తుందన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, రాష్ట్రానికి ఏమి చేశారని సామాజిక బస్సు యాత్ర కొనసాగిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజల పక్షాన పోరాడిన చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు పెట్టి రాజకీయ కక్ష సాధింపు పాల్పడ్డారని అన్నారు. వైసీపీ చేస్తున్న దుశ్చర్యలను ఖండించిన ప్రజలంతా చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్ పాలనకు అంతం తప్పదని శ్రీను నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ విభాగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ఓట్లు తొలగకుండా, దొంగ ఓట్లు చేరకుండా నిరంతరం సరి చూసుకోవాలి



- టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు

**మైలవరం (చైతన్యరథం):** రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద శని, ఆదివారాలు(డిసెంబరు 2, 3) బీఎల్‌వోలు అందుబాటులో ఉండేలా కేంద్ర ఎన్నికల కమిషన్ స్పెషల్ క్యాంపెయిన్ డే కార్యక్రమం చేపట్టిందని, కాగా శనివారం ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 157, 158, 159, 160, 161, 162, 163, 164 పోలింగ్ బూత్ ల వద్దకు వెళ్లి నేరుగా బీఎల్‌వోలను కలిసి ఓటరు వెరిఫికేషన్ గురించి తెలుసుకోవడం జరిగిందని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగినా, అక్రమంగా ఓట్లు తొలగించినా, మీ బూత్ పరిధిలో లేని ఓటర్లును జాబితాలో చేర్చినా ఫిర్యాదులు నేరుగా బీఎల్‌వోలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌లో, ఎన్నికల సంఘం వెబ్‌సైట్లలో ఫిర్యాదు చేయాలని సూచించారు. "ముసాయిదా ఓటర్ల జాబితాపై దరఖాస్తులు, అభ్యంతరాలను డిసెంబరు 9వ తేదీ వరకు కేంద్ర ఎన్నికల సంఘం స్వీకరిస్తోంది. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ ముందు వరకు కొనసాగుతూనే ఉంటాయి.

అప్పటి వరకు నూతన ఓటర్ల నమోదుకు దరఖాస్తులు చేసుకోవచ్చు. అప్పటి వరకు ఓటర్ల జాబితాలో మీ ఓటు ఉందో లేదో తరచు చూసుకోవాలి. అక్రమంగా ఫాం-7 పెట్టి ఓటరు జాబితాలో మీ పేరు లేకుండా చేయడానికి అధికార పార్టీ యంత్రాంగం ఇబ్బడిముబ్బడిగా పని చేస్తోంది. అదేవిధంగా దొంగ ఓట్లను, తమకు అనుకూలమైన ఓట్లను ఓటర్ల జాబితాల్లో చేర్చడానికి గంపగుత్తగా ఆన్‌లైన్‌లో ఫారం-6లు దరఖాస్తులు చేయిస్తోంది. మీ బూత్ పరిధిలో ఓటర్ల జాబితాలో అర్హుల ఓట్లు తొలగకుండా, దొంగ ఓట్లు చేరకుండా నిరంతరం చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ క్లస్టర్, యూనిట్, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు ఈ రెండు రోజులు అందుబాటులో ఉండి ప్రతి ఓటును వెరిఫై చేయాలి." అని దేవినేని ఉమామహేశ్వరరావు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి మున్సిపాలిటీ టిడిపి కౌన్సిలర్లు, నాయకులు, పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో మృతుల ఓట్లను వెంటనే తొలగించాలి



- కొత్తగా ఓటర్లు ఇచ్చిన ఫారం-6 దరఖాస్తులను ఆమోదించాలి
- గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్ ఆళ్ళ

**గన్నవరం (చైతన్యరథం):** కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం రంగన్నగూడెంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషను 182, 183ల వద్ద జరుగుతున్న స్పెషల్ కాంపెయిన్ లో స్థానిక బూత్ లెవెల్ ఏజెంట్లతో కలిపి గన్నవరం నియోజకవర్గ టీడీపీ పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ... గత అక్టోబర్ 27న ఎన్నికల సంఘం ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం గన్నవరం నియోజకవర్గంలోని గన్నవరం, విజయవాడ రూరల్, ఉంగుటూరు, బాపులపాడు మండలాల్లో 306 పోలింగ్ స్టేషన్లలో 2,65,157 మంది ఓటర్లు ఉన్నారని బాపులపాడు మండలంలో 82 పోలింగ్ స్టేషన్లలో 70,283 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. గత నవంబర్ నెల 4,5 తేదీలలో ఎన్నికల సంఘం నిర్వహించిన ప్రత్యేక కాంపెయిన్ లో గన్నవరం నియోజకవర్గంలో 1,027 మంది ఫారం -6 , ఫారం -7 , ఫారం -8 ద్వారా దరఖాస్తు చేసుకున్నారని బాపులపాడు మండలంలో ఫారం -6 ద్వారా 665 మంది, ఫారం -7 ద్వారా 47 మంది, ఫారం -8 ద్వారా 49మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. రంగన్నగూడెం గ్రామ పంచాయితీలో ఉన్న మూడు పోలింగ్ స్టేషన్లలో కలిపి 2,380 ఓట్లు ఉండగా గతంలో కొత్తగా ఓటర్ల నమోదుకు ఫారం -6 ద్వారా 115 మంది దరఖాస్తు చేసుకున్నారని, మృతుల ఓట్లు 41 మందిని తొలగించమని, ఫారం -7 దరఖాస్తులు ఇచ్చారని, సాంకేతిక కారణాలతో ఇప్పటివరకు ఇది అప్డేట్ కాలేదని బీఎల్ వో లు చెప్తున్నారని కనీసం జనవరి 5వ తారీఖు రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించే తుది జాబితాలోనైనా కొత్త ఓటర్లను నమోదు చేసి, మృతుల ఓట్లను తొలగించి ఓటర్ల జాబితాను పారదర్శకంగా ముద్రించాలని గన్నవరం నియోజకవర్గ ఎన్నికల నమోదు అధికారి బి.చంద్రలీలకు విజ్ఞప్తి చేశారు. శనివారం స్పెషల్ కాంపెయిన్ లో ఫోటోలు తప్పుగా ముద్రించిన, మీ పేర్లు తప్పుగా ముద్రించిన ఓటర్లు ఫారం -8 ద్వారా దరఖాస్తు చేసుకున్నారని ఆళ్ళ తెలిపారు.

## రైతులపై రాక్షసత్వం ఇంకెన్నాళ్లు?

- వాయుగండం తట్టుకోగల రైతు జగన్ గండాన్ని తట్టుకోలేకపోతున్నాడు
- దళారీల కోసం రైతుల జీవితాలను బుగ్గి చేస్తున్న జగన్ రెడ్డికి బుద్ధి చెబుదాం
- దగాకోరు జగన్ రెడ్డిపై దండెత్తేందుకు సిద్ధమవ్వాలని వర్ల కుమార్ రాజా, మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి పిలుపు

**పామర్రు (చైతన్యరథం):** రైతులపట్ల జగన్ రెడ్డి అరాచకం, అకృత్యాలు ఇంకెన్నాళ్లు భరించాలని ప్రశ్నించారు. ఈ మేరకు తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని రైతుల్ని పరామర్శించారు. నాలుగున్నరేళ్లుగా వాన గండాన్ని భరించిన రైతులు.. జగన్ రెడ్డి గండాన్ని భరించేందుకు ఇంకా సిద్ధంగా లేరన్నారు. ప్రభుత్వ విధానాలతో రైతులు రోడ్లపై ధాన్యం రాసులు పోసి మిల్లర్ల కోసం ఎదురు చూస్తున్నారు. ఒకవైపు వర్షం పడుతున్నా.. వారికి పట్టాలివ్వాలనే ఆలోచన కూడా ప్రభుత్వం చేయడం లేదు. రైతులు కడగండ్లు పెట్టుకుంటుంటే.. జగన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్నారు. రైతులు ఇంత దుస్థితిలో ఉన్నాగానీ, రైతులంతా సంతోషంగా ఉన్నారంటూ స్థానిక ఎమ్మెల్యే కైలే అని చెప్పడం సిగ్గుచేటు. నియోజకవర్గ ప్రథమపౌరుడిగా రైతుల పట్ల ఇదేనా బాధ్యత? ఇలాగేనా వ్యవహరించేది ? సర్వర్ ఎర్రర్ అంటూ దళారుల కోసం కుంటి సాకులు చెప్పడం



దుర్మార్గం. జగన్ రెడ్డి ప్రభుత్వంలో దళారీలకు గిడుతుంటే.. రైతు బతుకులు చెడుతున్నాయి. రోడ్లపై కూర్చుని రైతులు కన్నీరు పెడుతుంటే ఎమ్మెల్యే కైలేకి కనిపించడం లేదా? ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే రైతులకు ఆత్మహత్యలే శరణ్యమని వర్ల కుమార్ రాజా ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల్ని పరామర్శించేందుకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ నేతల్ని పోలీసులతో అడ్డుకోవడం అత్యంత దుర్మార్గం. పోలీసుల నిర్బంధాలను సైతం ఛేదించి రైతుల వద్దకు వెళ్లి పరామర్శించారు. పంట కొనుగోలు జరిగే వరకు తోడుగా ఉంటామన్నారు. ధాన్యం కొనుగోళ్లు తక్షణమే జరగకుంటే.. పోరుబాటకు దిగుతామని వర్ల కుమార్ రాజా హెచ్చరించారు.

## ఓటర్ల జాబితాలో అక్రమాలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన టీడీపి నాయకులు



**నంద్యాల (చైతన్యరథం):** ఓటర్ల జాబితాలో యథేచ్ఛగా అక్రమాలకు పాల్పడుతున్నారని. బోగస్ ఓట్లు చేరుస్తూ అర్హుల ఓట్లు తొలగిస్తున్నారని నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టర్ మన జీర్ జిలానీ కి వినతిపత్రం అందజే శారు. నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్. ప్రధాన కార్యదర్శి ఎన్.ఎమ్.డి ఫిరోజ్ ఏవి సుబ్బారెడ్డి. ధర్మవరం సుబ్బారెడ్డి.భూమా అఖిల ప్రియ.న్యాయవాది తులసి రెడ్డి వాహిద్ హుస్సేన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ.. వైసీపీ ఓటమి భయంతో బరితెగించి తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లతోపాటు, అర్హుల ఓట్లు కూడా తొలగిస్తున్నారు. ప్రభుత్వ కుట్రలకు కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఫామ్.6 ఫామ్.7 ఫామ్.8తో సహా నకిలీ ఓట్ల తొలగింపుపై తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు లేవని అందుకే కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తక్షణం స్పందించకుంటే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.



**బిక్కవోలు ఎస్సి పేటలో బూత్ నెంబర్ 91లో ఫార్మ్ - 7 లు 7, కొత్త ఓట్లు 30 ఫార్మ్ను ను బిఎల్ఓకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బూత్ ఇంచార్జ్ సిద్దు అందచేయడం జరిగింది.**

## సంక్షేమం-అభివృద్ధి సమపాళ్లలో అమలు చేయగల సత్తా చంద్రబాబుకే ఉంది

- ఎన్.ఎమ్.డి ఫరూక్

**నంద్యాల (చైతన్యరథం):** రాష్ట్ర సంపద పెంచడం, అభివృద్ధి చేయడం తెలుగుదేశంపార్టీకి తెలుసునని సంక్షేమం- అభివృద్ధి సమపాళ్లలో అమలు చేసి పేదల్ని ధనికులుగా చేయగల సత్తా ఒక్క నారా చంద్రబాబు నాయుడికి మాత్రమే ఉందని తెలుగుదేశం పార్టీ నంద్యాల ఇంచార్జ్ ఎన్.ఎమ్.డి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నంద్యాల పట్టణంలోని 6వ వార్డులో వార్డు ఇంచార్జ్ పల్లె వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో విత్తనాభివృద్ధి శాఖ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి.జిల్లా అధ్యక్షులు మల్లెల



రాజశేఖర్ మనియార్ ఖలీల్ తో కలిసి ఆయన ఇంటి ఇంటికి పర్యటించి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేసే సంక్షేమానికి సంబందించిన ష్యూరిటీ బాండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ.. నంద్యాల లో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్దే తప్ప ఈ వైసీపీ పాలనలో ఒక్కశాతం కూడా పనులు ముందుకు సాగ లేదని, చంద్ర బాబు నాయుడు అనుభవమున్న వ్యక్తి, పవన్ కళ్యాణ్ నిబద్ధత కలిగిన వ్యక్తి వీరిరువురి కలయిక రానున్న రోజులలో ప్రజలకు మేలు చేయబోతుందని, జనసేన, తెలుగుదేశం కలయికతో వైసీపీ పార్టీ నేతలకు గుండెల్లో దడ మొదలయ్యింది వారు అన్నారు. నవరత్నాలపై జగన్ రెడ్డి చెప్పిన గొప్పలన్నీ ఆచరణలో నీటి మూటలుగా మిగిలిపోయాయని, జాబ్ క్యాలండర్ అని చెప్పి యువతను మోసం చేశారని, వారంలో సీపీఎస్ రద్దని జిపిఎస్ తీసుకువచ్చారు. చివరకు నిరుద్యోగులను మోసం చేశారని ఆయన మండిపడ్డారు.

## 8వ రోజు హరనాధపురంలో ఒంటరిగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

**నెల్లూరు (చైతన్యరథం):** 8వ రోజు హరనాధపురం సెంటర్ నుండి ప్రారంభమైన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఒక్కడే – ఒంటరిగా కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యం ప్రజల్లో ఉండే మీలాంటి ఎమ్మెల్యేకి ఎప్పుడూ అండగా నిలబడతామని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కోటంరెడ్డితో అన్నారు. రోడ్డుపై వెళ్తున్న ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, వారి యోగక్షేమాలు అడగడంతో అక్కడి స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ప్రతిఒక్కరి నోట ఒకేమాట అన్నా మాకు పార్టీలతో సంబంధం లేదు, మా ఓటు మీకే అంటూ స్థానికులు సంతోషంతో పలకరించారు.ప్రతి ఒక్కరి దగ్గరకు వెళ్లి తాను తెలుగుదేశం పార్టీ నుండి పోటీచేస్తున్నానని, సైకిల్ గుర్తుపై ఓటు వేసి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు.



## తునిలో జరగబోయే యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

**- కోటనందూరులో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలతో సమావేశం**

**- పాల్గొన్న యనమల దివ్య, యనమల కృష్ణుడు**

**తుని (చైతన్యరథం):** నియోజకవర్గం, కోటనందూరు మండలం, కోటనందురు గ్రామంలో మండల టీడీపీ ప్రెసిడెంట్ గాడి రాజుబాబు ఆధ్వర్యంలో కోటనందురు మండల తెలుగుదేశం పార్టీ, మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి తుని టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ యనమల కృష్ణుడు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పెదపాత్రుని శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గంలో జరగబోయే జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు నియోజకవర్గంలో ప్రతి గ్రామం / వార్డుల నుంచి తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు సుర్ల లోవరాజు, కాకినాడ జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి అంకంరెడ్డి రమేష్, టీడీపీ నాయకులు మోతుకూరి వెంకటేష్, చిరంజీవి రాజు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి లెక్కల భాస్కర్, జెఎస్పీ నాయకులు నక్కా రామకృష్ణ, రాష్ట్ర మైనార్టీ సెల్ సెక్రటరీ షేక్ నవాబ్ జానీ, కాకినాడ జిల్లా రైతు కమిటీ ఉపాధ్యక్షులు పోతల సూరిబాబు,రాంబాబు రాజు,జెఎస్పీ నాయకులు పెనుముచ్చి ప్రవీణ్, కాకినాడ జిల్లా వెలమ కమిటీ



కన్వీనర్ పోతల రాంబాబు, జెఎస్పీ నాయకులు అంకారెడ్డి రాజుశేషు, చిటికెల సత్యనారాయణ, పెనుముచ్చు నాగేశ్వరరావు ,మండల ఎస్సి సెల్ ప్రెసిడెంట్ బోడపాటి సత్యనారాయణ, జెఎస్పీ నాయకులు కోట సందీప్, మండల ఎస్సి సెల్ సెక్రటరీ అల్లంపల్లి నర్సింహామూర్తి, జెఎస్పీ నాయకులు గాడి జమిలు, అంకంరెడ్డి బుల్లిబాబు, యర్రా చిన్న సత్యనారాయణ, జెఎస్పీ నాయకులు బుద్దా సురేష్, మతిరెడ్డి బాబులు, లగుడు సత్యనారాయణ, చింతకాయల రవి, జెఎస్పీ నాయకులు అభిషేక్, అంకంరెడ్డి వెంకటేష్, గాది రాము, వేగి గోపి, గెద్దం కొండయ్య నాయుడు, జెఎస్పీ నాయకులు రాజాబాబు,ఆడారి వెంకటరమణ, కాకినాడ జిల్లా ఎస్సి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి నెమ్మాది సత్యనారాయణ,సామినేడి కృష్ణార్జున, బీమిరెడ్డి అప్పలనాయుడు, గుడివాడ తాతబాబు, సుర్ల రాంబాబు, గంగరాజు, మండల తెలుగుదేశం పార్టీ, మండల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే చంద్రబాబు సీఎం కావాలి



**- రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి**

**రాజానగరం (చైతన్యరథం):** చంద్రబాబు సీఎం అయితేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. నియోజకవర్గం, దివాన్ చెరువు గ్రామంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాబు ష్యూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వెంకటరమణ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భం గా ప్రతి ఇంటికి తిరిగి ప్రజలకు కరపత్రాలు పంచుతూ చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టో పథకాల గురించి వివరించారు. చంద్రబాబు సీఎం అయితేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేయాలని కోరారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ, ష్యూరిటీ తెలుగుదేశం అని, జనసేన కూటమిని ఆదరించి చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. టీడీపీ అధికారంలోకి వస్తే మహాశక్తి పథకం కింద 18 సంవత్సరాలు నిండిన స్త్రీలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు అందజేస్తామని అలాగే 'తల్లికి వందనం' పథకం క్రింద మీ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికీ ఒక్కొక్కరికి ఏడాదికి 15 వేల రూపాయలు అందిస్తామన్నారు. 'దీపం' పథకం కింద ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తామని... మహిళలకు బస్సు ప్రయాణం ఉచితంగా టికెట్ లేని ప్రయాణం ఇస్తాము అని అలాగే ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులకు 'యువగళం' నిధి కింద నెలకు 3000 రూపాయలు అందిస్తామని..టిడిపి అధికారంలోకి వస్తే ప్రజలకు ఉపయోగపడే మరెన్నో పథకాలను అమలు చేస్తామని ఇప్పుడు విడుదల చేసిన పథకాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు హామీ ఇస్తున్నట్టు బొడ్డు వెంకటరమణ చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుల బాబురాయుడు, మల్లిబాబు ,గంగి బ్రహ్మరాజు పలివెల లక్ష్మణ్ మల్లారపు సత్యానందం, ఖండవిల్లి లక్ష్మి , పెనుగొండ చిన్ని, గేలం వీరవెంకటరావు టేకి వాసు, అడపా దేవి, గంగి పండు, పంచీకట్ల నాగు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ క్లస్టర్, యూనిట్ ఇంచార్జులతో సమీక్షా సమావేశం

**- మాజీ ఎమ్మెల్యే బికె. పార్థసారథి**



**పెనుకొండ (చైతన్యరథం):** పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ టెలిగ్రామ్ బాట్ లో నమోదు కార్యక్ర మం వేగవంతం చేయాలనీ క్లస్టర్, యూనిట్ ఇంచార్జిలు పార్టీ నాయకులతో శ్రీ సత్యసాయి జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీ బికె. పార్థసారధి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్దయ్య, పట్టణ అధ్యక్షులు రవిశంకర్, జిల్లా టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకటరాముడు, జిల్లా యాదవ సాధికార కన్వీనర్ కేశవయ్య, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పాలడుగు చంద్రశేఖర్, జిల్లా అధికార ప్రతినిధి రఘువీర చౌదరి, నియోజకవర్గ ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి, రామలింగ, ఫ్యాక్షన్ శ్రీనివాస్, గుట్టురు నాగరాజు, పోతి రెడ్డి, హనుమంత నాయక్, ఆదిశేషు, చంద్ర మౌళి, శేఖర్, రాము, కిరణ్, సూర్యనారాయణ, శరత్, నారాయణ నాయక్, రామాంజనేయులు, క్లస్టర్ మరియు యూనిట్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

## వైసీపీ పిల్ల సైకోలతో విదేశాల్లో కూడా ఏపీ పరువు పోయే..

**- రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు**



**ఏలూరు (చైతన్యరథం):** వైసీపీకి చెందిన పిల్ల సైకోలతో కారణంగా విదేశాల్లో కూడా ఏపీ పరువు పూర్తిగా పోయిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్నాడు జిల్లా వినుకొండ మండలం చికటిగోనిపాలెంకు చెందిన వైసిపి పార్టీ ఎంపీటీసీ సత్తారు పుష్పారెడ్డి కొడుకు వైసిపి నాయకుడైన సత్తారు వెంకటేష్ రెడ్డి అతని మిత్రులు శ్రవణ్ వర్మ, నిఖిల్ వర్మలతో కలిసి ఒక పేద విద్యార్థిని అమెరికాలో ఉన్నత చదువుతోపాటు ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి అమెరికాలోని మిస్సోరి రాష్ట్రానికి తీసుకెళ్లి నెలల పాటుగా వెట్టిచాకిరి చేపిస్తూ ఇనుపరాడ్లు, పివిసి పైపులు, విద్యుత్ వైర్లతో కొడుతూ చిత్ర హింసలు పెడుతూ చూపించిన నరకం అత్యంత దారుణమన్నారు. స్థానికుని ఫిర్యాదుతో అమెరికా పోలీసులు రంగప్రవేశం చేసి బాధితుడిని చూసి తీవ్ర ఆవేదనతో ఆసుపత్రిలో చేర్చి... ఆ ముగ్గురిని అరెస్టు చేశారని తెలిపారు. ఈ సైకోల అరెస్ట్ సమయంలో జగన్మోహన్ రెడ్డితో ఉన్న ఫోటోలు చూపి మా వెనుక వీళ్ళు ఉన్నారు. అని చెప్తున్నారు అంటే రౌడీలకు, గూండాలకు, సైకోలకు ఈ పెద్ద సైకో ఎంత బాగా కొమ్ము కాస్తున్నారో అర్థం అవుతుందన్నారు. డ్రైవర్ ని చంపి డోర్ డెలివరీ చేసినా అదే అమెరికాలో ఉండి దళితులపై అసభ్యంగా మాట్లాడిన పంచ్ ప్రభాకర్ వరకు వేల కోట్ల రూపాయల డ్రగ్స్ దొరికితే దాని మూలాలు ఏపీలోని ఉన్నట్టు, హవాలా డబ్బులు విషయం కూడా ఏపీలోని వైసిపి నేతలు, లిక్కర్ కేసులైన వైసిపి నేతలే ఉండటం.. రాష్ట్ర పరిధి అయినా దేశం అయినా విదేశాలైన ఎలాంటి సంఘటన జరిగినా దానికి ప్రత్యక్ష, పరోక్షంగా వైసిపి నేతలు ఉండటం చూస్తే, రౌడీ, హత్య, సైకో ఉన్మాదులకు ఈ పార్టీ కేరాఫ్ అడ్రస్ అని అర్థం అవుతుంది అని అన్నిటిపై స్పందించే సకల శాఖామంత్రి సజ్జల రామకృష్ణ రెడ్డి, ట్విట్టర్ పక్షి విజయసాయిరెడ్డి దీనిపై ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. త్వరలోనే వైకాపాకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా, జనసేన విజయం తథ్యం అని అన్నారు.

## జనం ఓట్లతో గెలుస్తాం..జనంకోసం పనిచేస్తాం!

**- నియోజకవర్గ సంపద దోచుకున్న నల్లత్రాచు ప్రసన్న**

**- దోచుకున్న దాచుకున్న వందల కోట్లు ప్రజల డబ్బు**

**- నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి**



**కోవూరు (చైతన్యరథం):** నియోజకవర్గ సహజ సిద్ధమైన సంపదను వందల కోట్లు దోచుకున్న నల్ల త్రాచు ప్రసన్న రెడ్డి అని ఆయన దోచుకున్న ధనాన్ని ఓట్లు కొనడానికి ప్రయోగిస్తారని కోవూరు ఇంచార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. అయితే కోవూరు నియోజకవర్గ ప్రజలు అంత అమ్ముడుపోరని కచ్చితంగా తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కోవూరు శాసన సభ్యులు ప్రసన్నకుమార్ రెడ్డి కేవలం,170 మందికి అసైన్డ్ భూములు పట్టాలు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారు.

గత ప్రభుత్వంలో సుమారు 6000 ఎకరాల అసైన్డ్ భూమికి పట్టాలు అందించామని రైతులకోసం పనిచేసిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ వాళ్లు వేల రూపాయలు ఇచ్చి ఓట్లు అడుగుతారని ప్రసన్న కుమార్ రెడ్డి చెప్పడం ఆయన ఓటమి భయాన్ని తెలియచేస్తోందని, మేము జన భలంతో గెలుస్తాం కానీ ధన భలం తో కాదని దినేష్‌రెడ్డి తెలిపారు.

## ఓటర్ ముసాయిదా జాబితాలో

# మృతుల ఓట్లను తొలగించాలి

**- మొహమ్మద్ నసీర్ అహ్మద్**

**గుంటూరు (చైతన్యరథం):** గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సీతారాంనగర్, అంబేద్కర్ నగర్, మంగళదాస్ నగర్, రాజగోపాల్ నగర్, ఇజ్రాయల్ పేట, ఆర్టీసీ కాలనీ ప్రాంతాలలో ఎన్నికల కమిషనర్ అధికారులు ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా పరిశీలన, పోలింగ్ స్టేషన్లను స్థానిక నాయకులుతో కలిసి గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ మొహమ్మద్ నసీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ... తూర్పు నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఓటరు కూడా రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారు పోలింగ్ బూత్లలో ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా పరిశీలన కేంద్రాలలో మీ ఓటును పరిశీలించుకోవాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోటానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని మీతో పాటు మీ చుట్టుపక్కల ఉండేవారి ఓట్లను చూసుకోవాలని, అలాగే టిడిపి కార్యకర్తలు కూడా నేడు ప్రతి బూతులో ఉండి స్థానిక బూతులలో ఉన్న ఓట్లు అన్నిటిని పరిశీలించా లని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రతి బూతులో కూడా 20 నుండి 30 మంది వరకు చనిపోయిన వారి ఓట్లు ఉన్నాయని వాటిపై అధికారులు దృష్టి సారించాలని ఓటర్ డ్రాఫ్ట్ లో మాత్రం బూత్ కి 5 లోపు చనిపోయిన వారి ఓట్లును తీసిసేసినట్టు ఉంటే బయట వాస్తవానికి మాత్రం 20 నుండి 30 వరకు ఉన్నాయని నియోజకవర్గంలో 6,000 నుంచి 7,000 వరకు చనిపోయిన వారి ఓట్లను తొలగించలేదన్నారు. దీనిపై కొన్ని నెలలుగా కమిషనర్ కి ఎన్నికల సంఘం అధికారులకు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు లేవన్నారు. ఇకనైనా వాటిపై దృష్టి సారించాలని, లేనిపక్షంలో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యల్లావుల అశోక్, వెల్చురి కిరణ్, అన్వర్, జబి ఖాన్, రమేష్, బాబు, విజయ్, రత్తయ్య,రాకేష్, విజయ్, సుబ్రహ్మనేశ్వేరావు, ఖాసీం బాబు, మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, యడ్లపాటి రమాదేవి, కోటి, దాసు, లక్ష్మి నారాయణ, సాయి తేజ, మహేష్, సాంబయ్య, జోజి, హరి, బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఓటమి భయంతోనే ఓట్ల తొలగింపు



**- జగన్ ప్రభుత్వంపై మండిపడ్డ గుంటూరు టీడీపీ నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్**

**గుంటూరు (చైతన్యరథం):** 2024లో జరిగే ఎన్నికల్లో తాను ఓడిపోతానన్న భయంతోనే జగన్‌రెడ్డి టీడీపీ సానుభూతిపరుల ఓట్లు పెద్దస్థాయిలో తొలగిస్తున్నారని గుంటూరు టీడీపీ నగర అధ్యక్షుడు దేగల ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గుంటూరు తూర్పు నియోజకవర్గం పాత గుంటూరు యాదవ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన ఓటర్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా దేగల ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... తన పాలనపై తనకు నమ్మకం లేకనే ప్రతిపక్షాల ఓట్ల తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. 18 ఏండ్లు నిండిన వారందరికీ ఓటు హక్కు నమోదుకు యువత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒకే కుటుంబంలోని ఓటర్లు వివిధ పోలింగ్ బూతులతో ఉంటే సరి చేయాలని, నగరంలో అర్హులైన వారి ఓట్లు తొలగించి భారీ ఎత్తున బోగస్ ఓట్లు నమోదు చేస్తున్నారని అన్నారు. ఓటరు జాబితా అక్రమాలపై నిరంతర పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ యల్లవుల అశోక్, జాగర్లమూడి శ్రీనివాసరావు, కొండెపు శేఖర్, తాడివాక సుబ్బారావు, రాజి, జస్వంత్, కొనగల సుబ్బారావు, కాయల సాంబశివరావు, జడ సురేష్, అశోక్, గట్టు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యం..అధికారుల నిర్లక్ష్యం..

# రైతుల పాలిట శాపం!

**- ఇప్పటికీ త్రవ్వని కాలువలు.. నీట మునుగుతున్న నాట్లు**

**- పార్లపల్లి కాలువ తవ్వకపోవడంతో నీట మునిగిన మూడు వేల ఎకరాలు**

**కోవూరు (చైతన్యరథం):** కోవూరు చెర్లోపాలెం నుండి పార్లపల్లి మలిదేవి వరకు వెళ్ళే డ్రైన్ సంవత్సరం కాలంగా తొవ్వకపోవడంతో పూడిక, గుర్రపు డెక్కల మయం అయి పోయిందని.. పులగ నీళ్ళు పోయే అవకాశం లేకుండా ఉందని ఈ కాలువ మీద ఆధార



పడిన మూడువేల ఎకరాల నాట్లు నీట మునుగుతున్నాయని కోవూరు ఇంచార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే కొంత మంది నాట్లు పాచిపోతే రెండోసారి కూడా వేయడం జరిగింది అని అవి కూడా మునిగిపోయాయి అని వేల రూపాయల నష్టం జరిగింది అని తెలిపారు. కేవలం ప్రభుత్వ వైఫల్యం అధికారుల నిర్లక్ష్యం కలిసి రైతుల పాలిట శాపంగా మారిందని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకుపోయినా పట్టించుకోక పోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని అలానే ప్రసన్నకుమార్ రెడ్డికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏపాటిదో తెలుపుతుంది అని తెలిపారు. వెంటనే కాలువలు తొవ్వాలని అధికారులను అడిగితే ఎదో సమాధానం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని వెంటనే కాలువలు తొవ్వక పోతే ఇరిగేషన్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కోవూరు మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,అత్తిపలి శివారెడ్డి,శ్యామ్ రెడ్డి,చేరుకురు మహేష్ పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర భవిష్యత్తు..

# టీడీపీతోనే సామాజిక న్యాయం!

**- ఆలం నరసానాయుడు**

**నార్పల (చైతన్యరథం):** మండలం నాయనపల్లి గ్రామంలో భావితరాల భవిష్యత్తు మన ప్రాంతం మన ఊరు అభివృద్ధి చెందాలంటే ఒక చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటి సభ్యులు ఆలం నరసానాయుడు అన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరూ సైనికులై కృషిచేసి సీఎంగా చంద్రబాబునాయుడుని చేయటమే లక్ష్యంగా ముందుకు వెళ్దాం అంటూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, ప్రజా వేదిక, రచ్చబండ కార్యక్రమం రాష్ట్ర కార్యదర్శి, ద్విసభ్య కమిటి సభ్యులు ఆలం నరసానాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన ఇంటింటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పై ప్రజలకు వివరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రచ్చబండలో గ్రామస్తులు స్థానిక సమస్య లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, జనసేన నియోజకవర్గ కో ఆర్డినేటర్ మురళీ, టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలం నరసానాయుడు మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందలంటే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు రావాలన్నా ప్రజలకు మేలు జరగాలన్నాచంద్రబాబుతోనే సాధ్యమని, సామాజిక న్యాయం జరగాలన్నా, ప్రతి పౌరుడు ప్రశాంతంగా జీవించాలన్నా వైసీపీ రాక్షస పాలనకు చరమగీతం పలకాలని తెలియజేస్తూ ప్రజలకు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కరపత్రాలు పంపిణీ చేసి, ప్రభుత్వ వైఫల్యాలను రాష్ట్రంలో అన్ని వర్గాల వారూ వైసీపీ పాలనలో తీవ్ర ఇబ్బందులకు



గురయ్యారని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, దాడులు, దౌర్జన్యాలు, అక్రమ అరెస్టులు నిత్యకృత్యమై పోయాయన్నారు. వైసీపీ పాలనలో విసిగిపోయిన ప్రజలు తెలుగుదేశం పార్టీ ని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని వైసీపీ ప్రభుత్వ పాలనలో ధరలు పెరిగి ప్రజలపై మోయలేని భారం అవుతుందన్నారు. 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అరాచక పాలనకు శాశ్వత విముక్తి కలుగుతుందని, టీడీపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, మాజీ మండల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్ లు,యూనిట్ ఇంచార్జ్ లు బూత్ కమిటి ఇంచార్జ్ లు, మండల సీనియర్ నాయకులు, సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

# రాష్ట్రం నుంచి సైకో పాలనను తరిమికొడదాం

**- ఎం.ఎం కొండయ్య ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం**

**చీరాల (చైతన్యరథం):** రాష్ట్రంలో సైకో పాలనను ఓటుతో తరిమికొడదామని చీరాల నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ఎం.ఎం కొండయ్య పిలుపునిచ్చారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ, ష్యూరిటీ అని పేర్కొన్నారు. ఇంటింటికి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రసాద నగరం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. మంచి పరిపాలన అందించే చంద్రబాబుని ముఖ్యమంత్రి చేసుకోవాలని సురక్షితమైన పరిపాలన అందించే బాబుకి మద్దతు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు యం. అమర్నాథ్, విష్ణుమొలకల మధు, పెదవల్లి శంభు ప్రసాద్ అడ్డగడ్డ రామయ్య, పాకాల శ్రీను, చుక్కా కోటయ్య, తేలప్రోలు నాగేశ్వరావు, కౌత్రపు జనార్ధనరావు, గంజి పురుషోత్తం, నందం లావణ్య, పొట్టేటి రాజేశ్వరి, పులిపాటి శేఖర్ మద్దిల వెంకటేశ్వరరావు బాలసుబ్రమణ్యం అవ్వారు సాంబయ్య పాకల పాండు నర్రా తిరుపతయ్య, అంగిరేకుల వెంకటేశ్వరరావు పోసా హరిబాబు, వంగపాటి నరసింహారావు, భువనగిరి గురునారాయణ, పృధ్వి రామారావు, కోసూరు శ్రీనివాసరావు, గోసాల శ్రీను, చౌడేపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ వెరిఫికేషన్‌లో ఉన్న అవకతవకలపై ఆర్డీవోని కలిసిన యరపతినేని

**గురజాల (చైతన్యరథం):** టౌన్‌లోని ఆర్డీవో కార్యాలయం నందు గురజాల ఆర్డీవోని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఓటర్ వెరిఫికేషన్‌లో జరుగుతున్న అవకతవకులి గురించి, గురజాల నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్ల మార్పులపై తమ అభ్యంత రాలు తెలపడం జరిగింది. అలాగే నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూములు, ప్రైవేటు ఆస్తుల ఆక్రమణల గురించి ఆర్డీఓకి యరపతినేని వివరించడం జరిగింది. వైసీపీ ధనదానికి అక్రమ మైనింగ్ గుంతల్లో పడి చనిపోయిన 8 మంది చిన్నారుల గురించి, నియోజకవర్గంలో వైసిపి వారి చేతుల్లో హత్యగావింపబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గురించి ఆర్డీవో గారికి వివరించి, విచారణ చెయ్యాలని కోరారు.



## రేపటి నుంచి పార్లమెంట్ సమావేశాలు..

# సభ ముందుకు ఏడు బిల్లులు..!



**ఢిల్లీ :** ఈ నెల 4 నుంచి 22 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగను న్నాయి. ఈ సమావేశాల్లో ఏడు బిల్లులను ప్రవేశపెట్టాలని కేంద్రం సూచిస్తున్నట్లు తెలుస్తున్నది. బిల్లుల్లో జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2023, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ (సవరణ) బిల్లు, జాతీయ రాజధాని ప్రాంతం ఢిల్లీ చట్టాలు (ప్రత్యేక నిబంధనలు) రెండవ (సవరణ) బిల్లుతో పాటు మరికొన్ని బిల్లులు ఉన్నట్లు తెలుస్తున్నది. జమ్మూ కాశ్మీర్, పుదుచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లతో సెషన్స్‌లోనే ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టే ఛాన్స్ ఉంది. నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ లాస్ (ప్రత్యేక నిబంధనలు) రెండో (సవరణ) బిల్లును సైతం ప్రవేశపెట్టనున్నది. చట్టం చెల్లుబాటును 2026 డిసెంబర్ 31 వరకు పొడిగించాలని కోరింది. తాత్కాలిక పన్నుల సేకరణ బిల్లు-2023, కేంద్ర వస్తువులు-సేవల పన్నులు (రెండో సవరణ) బిల్లు, సెంట్రల్ యూనివర్సిటీ (సవరణ) బిల్లు, తెలంగాణలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, బాయిలర్స్ బిల్లు సైతం పార్లమెంట్ ముందుకు తీసుకురానున్నట్లు తెలుస్తున్నది. వీటితో పాటు ఐపీసీ, సీఆర్‌పీసీ, ఎవిడెన్స్ యాక్ట్‌లను ఆమోదం కోసం పార్లమెంట్ ముందుకు తీసుకు వచ్చే ఛాన్స్ కనిపిస్తుంది. ప్రస్తుతం పెండింగ్‌లో 37 బిల్లు ఉండగా.. 12 వరకు చర్చించనున్నట్లు సమాచారం. ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లుపై చర్చించనున్నట్లు తెలుస్తున్నది. అయితే, ఈ బిల్లులోని కొన్ని నిబంధనలను ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా 'కఠోరమైంది'గా పేర్కొంది. ఆగస్టులో వర్షాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో ప్రవేశపెట్టగా.. మూజువాణి ఓటుతో ఆమోదించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్‌ల నియామకం.. వేతనం, తొలగింపుపై కేంద్రానికి నియంత్రణను ఇచ్చే ప్రధాన ఎన్నికల కమిషనర్ మరియు ఇతర ఎన్నికల కమిషనర్‌ల (నియామకం, సేవా నిబంధనలు మరియు పదవీకాలం) బిల్లుపై సైతం పార్లమెంట్‌లో చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

### అన్ని పార్టీల వారు సజావుగా సాగేందుకు సహకరించాలి

**- పార్లమెంటు అఖిలపక్ష సమావేశంలో రాజ్‌నాథ్ విజ్ఞప్తి**

సోమవారం నుంచి ప్రారంభమయ్యే పార్లమెంటు శీతాకాల సమావేశాల నిర్వహణపై అఖిలపక్ష నేతలతో కేంద్రం చర్చింది. పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు పూర్తిస్థాయిలో సహకరించాలని విపక్షాలను కేంద్ర ప్రభుత్వం కోరింది. శీతాకాల సమావేశాల్లో ప్రభుత్వం తరపున ప్రవేశపెట్టే బిల్లుల వివరాలు అఖిలపక్ష నేతలకు కేంద్రం అందించనుంది. కేంద్ర ఎన్నికల కమిషనర్ల నియామకం, ఐపీసీ సీఆర్పీసీ చట్టాలలో చేస్తున్న మార్పులు బిల్లులు పార్లమెంట్లో ప్రవేశ పెట్టనున్నట్లు సమాచారం. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో అఖిలపక్ష భేటీ జరుగుతోంది. పొగ మంచు కారణంగా విమానాల దారి మళ్లింపుతో వైసీపీ, టీఆర్‌ఎస్ నేతలు హాజరు కాలేకపోయారు. తెలుగుదేశం నుంచి రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్ర కుమార్ హాజరయ్యారు.

## మహిళలపై రేప్ కేసు పెట్టవచ్చా? పరిశీలిస్తున్న సుప్రీంకోర్ట్



**ఢిల్లీ:** సాధారణంగా అత్యాచార కేసుల్లో మహిళలు బాధితులుగా ఉంటారు? కానీ రేప్ కేసులో మహిళపై అభియోగాలు నమోదు చేయొచ్చా? ఇదే అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం పరిశీలించనుంది. ఓ అత్యాచార కేసులో మహిళ దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ విషయాన్ని వెల్లడించింది. తన కోడలు పెట్టిన అత్యాచార కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న ఓ 61 ఏళ్ల మహిళ ఈ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన సుప్రీంకోర్టు... దీనిపై తమ స్పందన తెలియజేయాలంటూ పంజాబ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. 'మహిళపై అత్యాచార కేసు నమోదు చేయొచ్చా? లేదా?" అనే అంశాన్ని తాము పరిశీలిస్తామని ఈ సందర్భంగా ధర్మాసనం వెల్లడించింది. అంతవరకు పిటిషన్‌దారుకు అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపింది. అయితే, ఆమె దర్యాప్తునకు సహకరించాలని ఆదేశించింది. ఇదీ చదవండి: వాస్తవాలను మరుగుపరుస్తున్న నకిలీ వార్తలు... సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ వ్యాఖ్య కేసు వివరాలివీ... పంజాబ్‌కు చెందిన 681 ఏళ్ల మహిళ. గతేడాది సెప్టెంబరులో తన పెద్ద కుమారుడికి ఓ యువతితో వివాహం జరిపించింది. అప్పుడు ఆమె కుమారుడు అమెరికాలో ఉండగా... వర్చువల్‌గానే ఈ పెళ్లిని నిర్వహించారు. ఆ తర్వాత నుంచి అత్తాకోడళ్లు ఒకే ఇంట్లో ఉంటున్నారు. వివాహం తర్వాత కూడా ఆమె పెద్ద కుమారుడు స్వదేశానికి రాలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకు మహిళ చిన్న కుమారుడు పోర్చుగల్ నుంచి వచ్చారు. కొన్ని రోజులు కుటుంబంతో ఉండి ఈ ఏడాది జనవరిలో తిరిగి వెళ్లిపోయాడు. అతడు వెళ్లిపోయిన కొన్నాళ్లు ఆ కోడలు... తన అత్త, ఆమె చిన్న కుమారుడిపై అత్యాచార కేసు పెట్టింది. నగ్న ఫొటోలు చూపించి అతడు తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆ విషయం బయటకు చెప్పొద్దంటూ తన అత్త బెదిరించిందని బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు ఆ మహిళ్ళ ఆమె చిన్న కుమారుడిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం సదరు మహిళ కింది కోర్టులను ఆశ్రయించగా... ఆమె పిటిషన్‌ను న్యాయస్థానాలు కొట్టేశాయి. దీంతో ఆమె సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## తీహార్ జైలు నుండి 50 మంది సిబ్బంది తొలగింపు





**ఢిల్లీ:** తీహార్ జైల్లో విధుల నిర్వహిస్తున్న 50 మంది సిబ్బందిని ఉద్యోగాల నుండి తొలగిస్తున్నట్లు అధికారులు నోటీసులు ఇచ్చారు. వారి బయోమెట్రిక్ మ్యాచ్ కాకపోవడంతోనే ఈ చర్యలు తీసుకున్నారు. తీహార్ జైల్లో దాదాపు 450 మంది కొత్తగా విధుల్లోకి చేరగా 50 మందికి మాత్రం బయోమెట్రిక్ మ్యాచ్ కాలేదు. రెండేళ్ల పాటు వీరు ప్రొబిషనరీ పీరియడ్‌లో ఉన్నారు. తొలగించిన 50 మందిలో 39 మంది వార్డరర్స్, 9 మంది అసిస్టెంట్ సూపర్‌టెండర్స్, ఇద్దరు మేట్రన్స్ ఉన్నట్లు జైలు అధికారులు తెలిపారు. ఢిల్లీ సబార్డినేటెడ్ సర్వీసెస్ బోర్డు ఆదేశాల మేరకు నోటీసులు పంపినట్లు అధికారులు తెలిపారు. ఈ 50 మంది స్థానంలో వేరే వాళ్లు పరీక్ష రాసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జైలు అధికారులు ఇచ్చిన నోటీసుకు ఒక నెలలోగా వీరు సమాధానం చెప్పాల్సి ఉంటుంది.

## సౌర గాలులను రికార్డ్ చేసిన ఆదిత్య ఎల్-1

**- ఫోటోలు విడుదల చేసిన ఇస్రో**

**బెంగళూరు:** సూర్యుడిని అధ్యయనం చేసేందుకు రోదసిలోకి దూసుకెళ్లిన 'ఆదిత్య-ఎల్ 1 తన ప్రయాణంలో మరో మైలురాయిని అందుకుంది. ఈ ఉపగ్రహంలోని ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్ తన ఆపరేషన్స్‌ను ప్రారంభించిందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో తాజాగా వెల్లడించింది. ఈ పేలోడ్‌లోని రెండు పరికరాలు పరిశోధనలను విజయవంతంగా కొనసాగిస్తున్నాయని, ఇవి సౌర గాలులను అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఈ ఆదిత్య సోలార్ విండ్ పార్టికల్ ఎక్స్‌పరిమెంట్ పేలోడ్‌లో రెండు పరికరాలు ఉన్నాయి. ఇందులోని సూపర్‌థర్మల్ అండ్ ఎనర్జిటిక్ పార్టికల్ స్పెక్ట్రోమీటర్‌ను సెప్టెంబరు 10న, సోలార్ విండ్ అయాన్ స్పెక్ట్రోమీటర్‌ను నవంబరు 2న యాక్టివేట్ చేశారు. ఈ రెండు తమ కార్యకలా పాలను సజావుగా సాగిస్తున్నాయని ఇస్రో తమ తాజా ప్రకటనలో వెల్లడిం చింది. స్విస్‌లో ఉన్న రెండు సెన్సర్లు 360 డిగ్రీల్లో తిరుగుతూ పనిచేస్తు న్నాయి. ఇవి నవంబరులోని రెండు తేదీల్లో సోలార్ విండ్ అయాన్లు, ప్రైమరీ ప్రోటాన్స్, ఆల్ఫా పార్టికల్స్‌ను విశ్లేషించినట్లు ఇస్రో తెలిపింది. ఈ సెన్సర్ సేకరించిన ఎనర్జీ హిస్టోగ్రామ్‌ను పరిశీలించిన తర్వాత... ప్రోటాన్, ఆల్ఫా పార్టికల్స్‌లో కొన్ని వైవిధ్యాలు ఉన్నట్లు గుర్తించామని ఇస్రో పేర్కొంది. ఈ తాజా విశ్లేషణతో... సౌర గాలుల లక్షణాలపై సుదీర్ఘంగా నెలకొన్న ఎన్నో ప్రశ్నలకు సమాధానాలు దొరికే అవకాశముందని ఇస్రో వివరించింది. అంతేగాక, సౌర గాలుల్లో అంతర్లీనంగా ఉండే ప్రక్రియలు, భూమిపై అవి ఎలాంటి ప్రభావం చూపుతాయనే విషయంపై సమగ్ర అధ్యయనం చేసేందు కు ఈ సమాచారం ఉపయోగపడుతుందని తెలిపింది.

ఇక లాగ్రాంజ్ పా యింట్ వద్ద చోటుచేసుకునే కరోనల్ మాస్ ఎజెక్షన్‌పై ఓ అవగాహనకు రావ చ్చని వెల్లడించింది. సూర్యుడిపై అధ్యయనం కోసం ఈ ఏడాది సెప్టెంబరు 2న నింగిలోకి దూసుకెళ్లిన 'ఆదిత్య - ఎల్ 1' తన ప్రయాణంలో దాదాపు చివరి దశను చేరుకుంది. ఈ ఉపగ్రహాన్ని ఎల్1 పాయింట్‌లో ప్రవేశ పెట్టేందుకు నిర్వహించాల్సిన విన్యాసాలు వచ్చే ఏడాది జనవరి 1వ తేదీ నాటి కి పూర్తవుతాయని ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ తెలిపారు. భూమి నుంచి 15 లక్షల కి.మీ దూరంలో ఉన్న లాగ్రాంజ్ పాయింట్-1 చేరాక దాని కక్ష్యలో పరిభ్రమిస్తూ ఆదిత్య-ఎల్ 1 సూర్యుడిని అధ్యయనం చేస్తుంది.




## ఢిల్లీ జర్నలిస్టు కేసులో..

# మాజీ సీఎంకు హైకోర్టు నోటీసు



**చెన్నై :** కొడనాడు ఎస్టేట్ వద్ద జరిగిన హత్య, దోపిడీ కేసులకు సంబంధించిన నిందితుల వద్ద ఇంటర్వ్యూ జరిపిన ఢిల్లీ పాత్రికేయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలంటూ అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ సీఎం ఎడప్పాడికి హైకోర్టు నోటీసు జారీ చేసింది. కొడనాడు కేసులో అరెస్టయిన నిందితులు సయాన్, వాలయార్ మనోజ్ వద్ద ఇంటర్వ్యూ జరిపిన ఢిల్లీ పాత్రికే యుడు మేథ్యూ సామ్యుల్‌పై 2019లో ఈపీఎస్ పరువునష్టం దావా వేశారు. ఆ ఇంటర్వ్యూలో తన పరువు ప్రతిష్టలకు భంగం కలిగించే రీతిలో నిందితులు చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈపీఎస్ దావాపై విచారణ జరిపిన హైకోర్టు ఈపీఎస్ సాక్ష్యమివ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. వాటిని వ్యతిరేకిస్తూ ఈపీఎస్ అప్పీలు చేసుకుని వివరణ ఇచ్చారు.

ఆ వివరణలో హైకోర్టు ప్రాంగణంలోని కోర్టుకు సాక్ష్యం చెప్పేందుకు వస్తే భద్రతాపరమైన సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. తన ఇంట్లోనే సాక్ష్యం చెబుతానని తెలిపారు. ఆ మేరకు హైకోర్టు లాయర్ కమిషనర్‌గా కార్తీగై బాలన్‌ను నియమించింది. ఈ నియామక ఉత్తర్వును సవాలు చేస్తూ మేథ్యూ సామ్యుల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్ న్యాయమూర్తులు ఆర్ మహదేవన్, మహమ్మద్ సబీక్ ఎదుట శుక్రవారం విచారణకు వచ్చింది. పిటిషనర్ మేథ్యూ తరపున హాజరైన న్యాయవాది వాదిస్తూ హైకోర్టులో పటిష్టమైన భద్రత ఉందని, కనుక ఈపీఎస్ హైకోర్టు ప్రాంగణంలోని కోర్టుకు విచ్చేసి సాక్ష్యమివ్వాలని పేర్కొన్నారు. ఈ పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేయమంటూ న్యాయమూర్తులు నోటీసు జారీ చేశారు.



# ప్రమాదం అంచున 'లీనింగ్ టవర్'.. ఇటలీలో హై అలర్ట్!

వెయ్యేళ్ల చరిత్ర కలిగిన గరిసెండా టవర్ ఉనికి ప్రమాదంలో పడింది. ఇటలీ పట్టణంలో 150 అడుగుల పొడవున్న ఈ టవర్ కూలిపోయే ప్రమాదం ఉందని దానిని పర్యవేక్షిస్తున్న శాస్త్రీయ కమిటీ తాజాగా వెల్లడించింది. పురాతన ఈ టవర్ కొన భాగంలో బరువు ఎక్కువగా ఉండటం వల్ల 14వ శతాబ్ద కాలంలో ఇది దాదాపు 4 డిగ్రీల మేర వంగిపోయింది. దానిని యధాస్థితికి తీసుకొచ్చేందుకు అప్పట్లో చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. అప్పటి నుంచి అలాగే వంగి ఉండటం వల్ల దీనిని 'లీనింగ్ టవర్' అని కూడా పిలుస్తారు. తాజాగా, ఈ టవర్ మరింత మేర వంగినట్లు నిపుణులు గుర్తించారు. దీంతో ఏ క్షణంలోనైనా అది కూలిపోయే ప్రమాదం ఉందని తెలిపారు.

ఈ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా చుట్టపక్కల ఇళ్లను ఖాళీ చేయించారు. ఒకవేళ కూలినా.. ఆ శిథిలాలు చుట్టుపక్కల ఇళ్లపై పడకుండా టవర్ పొడవుతో ఇనుప జాలిని అమర్చారు. అటువైపు వెళ్లేందుకు ప్రజలకు అనుమతి నిషేధించారు. టవర్ పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు 2019లో శాస్త్రీయ కమిటీ సెన్సార్లను అమర్చింది. తొలిసారిగా అక్టోబరులో సెన్సార్లు ప్రమాద ఘంటికలు మోగించాయి. దీనిపై పరిశోధన చేసిన శాస్త్రీయ బృందం టవర్ పరిస్థితి ప్రమాదంలో పడిందని, అది 'ఏక్షణంలోనైనా కూలిపోవచ్చని తాజాగా తేల్చింది. మరోవైపు ప్రపంచ ప్రసిద్ధి చెందిన పీసా టవర్ 5 డిగ్రీల మేర వంగి ఉంటుంది. ఇది కూడా ఇటలీలోనే ఉంది.

# చైనాకు రాకపోకలు నిషేధించండి: బైడన్‌ను కోరిన సెనెటర్లు

వాషింగ్టన్: చైనాలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి నానాటికీ పెరుగుతుండటం ప్రపంచ దేశాలను కలవరపెడుతోంది. ఇదే సమయంలో బ్యాక్టీరియల్ నిమోనియాకు సంబంధించిన ఒక కొత్త రకం ఇన్ఫెక్షన్... అమెరికా సహా పలు దేశాలను వణికిస్తోంది. దీంతో ఈ మిస్టరీ వ్యాధి పట్ల రిపబ్లికన్ సెనెటర్లు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అమెరికా, చైనా మధ్య ప్రయాణాలపై నిషేధం విధించాలని కోరుతూ అగ్రరాజ్య అధ్యక్షుడు జో బైడెన్‌కు లేఖ రాశారు. "చైనాలో శ్వాసకోశ వ్యాధి వేగంగా వ్యాప్తిస్తోంది. ప్రజా ఆరోగ్య సంక్షోభంపై చైనా సర్కారు స్పష్టమైన సమాచారం బయటపెట్టదని మనకు తెలిసిందే. కరోనా సమయంలో ఆ దేశం వైరస్ మూలాల గురించి నిజాలను దాచిపెట్టి ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ఇప్పుడు మరోసారి అక్కడ ఇన్ఫెక్షన్లు కలకలం రేపుతున్నాయి. దీనిపై డబ్ల్యూహెచ్‌వో చర్యలు తీసుకునేదాకా మనం ఎదురుచూడకూడదు. అమెరికన్ల ఆరోగ్యం, మన ఆర్థిక వ్యవస్థను కాపాడుకునేందుకు తక్షణమే ఇరు దేశాల మధ్య ప్రయాణాలపై నిషేధం విధించాలి. ఈ కొత్త వ్యాధి గురించి పూర్తిగా తెలిసేదాకా ఈ ఆంక్షలు కొనసాగాలి" అని రిపబ్లికన్ సెనెటర్లు ఆ లేఖలో కోరారు. చైనాలో నిమోనియా వ్యాప్తి తర్వాత అమెరికాలో ఇటీవల కొత్త రకం శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల కేసులు వెలుగుచూస్తున్నాయి. ఇప్పటివరకు అలాబామా, కాలిఫోర్నియా, ఫ్లోరిడా, జార్జియా, మిస్సిస్సిపీ, న్యూ మెక్సికో, ప్యూర్టోరికో, టెక్సాస్ సహా 11 రాష్ట్రాల్లో ఈ తరహా కేసులు నమోదైనట్లు సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) గణాంకాలు చెబుతున్నాయి. వైట్ లంగ్ సిండ్రోమ్'గా పిలుస్తున్న ఈ రుగ్మత ప్రధానంగా 3-8 ఏళ్ల వయసు చిన్నారులకు సోకుతోంది. ఈ వ్యాధి బాధితుల ఊపిరితిత్తులకు స్కాన్ నిర్వహించినప్పుడు తెల్లరంగు మచ్చల్లాంటివి కనిపిస్తాయి. అయితే చైనాలో పెరిగిన శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లకు ఈ కొత్త వ్యాధికారకంతో సంబంధం లేదని అమెరికా అధికారులు తెలిపారు. ఇదిలా



ఉండగా, తమ దేశంలో పెరుగుతున్న శ్వాసకోశ కేసులపై చైనా ఇటీవల స్పందించింది. అవి శీతాకాలంలో వచ్చే సాధారణ శ్వాసకోశ సమస్యలే అని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ ఓ మీడియాతో అన్నారు. ఈ వ్యాధి వ్యాప్తిని నివారించేందుకు తాము అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మరోవైపు, ఈ ఇన్ఫెక్షన్లపై చైనా నుంచి డబ్ల్యూహెచ్‌వో సమాచారం కోరింది.

# మీ ఉపగ్రహాలను కూలుస్తాం: అమెరికాకు కిమ్ హెచ్చరిక

ప్యాంగ్యాంగ్: ఉత్తరకొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ అగ్రదేశం అమెరికాకు హెచ్చరికలు పంపారు. తమ జోలికి వస్తే ఊరుకునేది లేద న్నారు. ఇటీవల ఉత్తర కొరియా నిఘా ఉప గ్రహాన్ని ప్రయోగించిన నేపథ్యంలో ఈ ప్రకటన వచ్చింది. ఈ మేరకు కొరియా రక్షణ శాఖ స్పం దించింది. "మా అంతరిక్ష ఆస్తులపై వాషింగ్టన్ దాడులకు ప్రయత్నిస్తే... మేం ఆ దేశ నిఘా శాటిలైట్లను ధ్వంసం చేస్తాం. అలాంటి చర్యలను



యుద్ధ ప్రకటనగా భావిస్తాం' అని అమెరికాకు ఉ.కొరియా హెచ్చరికలు చేసింది. నిఘా ఉపగ్రహాన్ని భూకక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు కిమ్ ప్రభుత్వం గతంలో రెండుసార్లు విఫలయత్నాలు చేసింది. అయితే ఈ నెల ప్రారంభంలో రష్యా సహకారంతో శాటిలైట్ ప్రయోగాన్ని విజయవం తం చేసింది. గతవారం ఈ ప్రయోగం జరగ్గా... కిమ్ లాంచింగ్‌ను వీక్షించారు. ఈ ప్రయోగంతో దక్షిణ కొరియా, జపాన్, అమెరికా దేశాలు తమ సైన్యాన్ని అప్రమత్తం చేశాయి. అలాగే రోదసీ ప్రయోగాల ద్వారా ఎదురయ్యే ముప్పును వివిధ మార్గాల ద్వారా ఎదుర్కొంటామని ఉ.కొరియా ప్రయోగాన్ని ఉద్దేశించి అమెరికా స్పందించింది. ఈ క్రమంలోనే కిమ్ దేశం నుంచి ఈ స్పందన వచ్చింది.

## గాజాలో మళ్లీ ఉద్రిక్తత..

# 24 గంటల్లో 250 మంది దుర్మరణం



ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మళ్లీ మొదలైంది, వారం రోజుల సంధి గడువు ముగిసిన కొద్ది నిమిషాల తర్వాత గాజా స్ట్రిప్‌లోని ఇళ్లు, భవనాలపై వైమానిక దాడులకు ప్రారంభించింది. ఈ దాడుల కారణంగా గాజాలో ఇప్పటి వరకు 250 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారు. ఇజ్రాయెల్ గాజా నగరం, ఎన్‌క్లేవ్ యొక్క దక్షిణ భాగాలపై కరపత్రాలను జారవిడిచింది, పోరాటాన్ని నివారించడానికి పౌరులు పారిపోవాలని కోరారు. 24 గంటల్లో 250 మంది పాలస్తీనియన్లు మరణించారని, 650 మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇజ్రాయెల్ శుక్రవారం గాజాపై వేగంగా వైమానిక దాడులు చేసింది. దక్షిణ గాజాలోని కొన్ని ప్రాంతాలను ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరించింది. ఇందుకోసం ఆయన ఆకాశం నుండే కరపత్రాలను జారవిడిచారు. నిజానికి కాల్పుల విరమణ తర్వాత కూడా యుద్ధం కొనసాగుతుందని ఇజ్రాయెల్ ముందే చెప్పింది. నవంబర్ 24 నుండి నాలుగు రోజుల పాటు ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఆ తర్వాత మరో మూడు రోజులు పొడిగించారు.

యుద్ధ విరమణ సమయంలో హమాస్ ఇజ్రాయెల్ బందీలను కూడా విడుదల చేసింది. ఇజ్రాయెల్ పాలస్తీనా ఖైదీలను కూడా విడుదల చేసింది. ఈ కాల్పుల విరమణ సమయంలో హమాస్ 100 మందికి పైగా బందీలను విడుదల చేసింది. ఇందులో మహిళలు, పిల్లలు, విదేశీ పౌరులు కూడా ఉన్నారు. మరోవైపు, బందీల విడుదలకు బదులుగా ఇజ్రాయెల్ కూడా 160 మందికిపైగా ఖైదీలను విడుదల చేసింది. కాల్పుల విరమణ చివరి రోజైన బుధవారం హమాస్ 16 మంది బందీలను విడుదల చేసింది. శనివారం తెల్లవారు జామున హమాస్ నుండి యోధులు ఇజ్రాయెల్‌పై దాడి చేశారు. విరామం ముగిసినప్పటి నుండి, ఇజ్రాయెల్ గాజాపై 400 కంటే ఎక్కువ లక్ష్యాలపై దాడి చేశాయని సైన్యం శనివారం తెలిపింది.

## బందీల్లో ఎంతమంది బతికున్నారో తెలీదు: హమాస్ కీలక వ్యాఖ్యలు

హమాస్ నేత బందీల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎంతమంది బందీలు బ్రతికి ఉన్నారో తెలీదంటూ మీడియా అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. దీనిపై ఇజ్రాయెల్ నుంచి ఘాటు స్పందన వచ్చింది.

ఎంతమంది బందీలు సజీవంగా ఉన్నారు..? అంటూ హమాస్ నేత ఘాజీ హమాద్‌ను ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ ప్రశ్నించింది. 'దాని గురించి నాకేమీ తెలీయదు. ఆ సంఖ్య నాకు ముఖ్యం కాదు' అని ఆయన ఇచ్చిన సమాధానం ఆందోళన కలిగిస్తోంది. అలాగే హమాస్ 10 నెలల చిన్నారి బిబాస్, అతడి నాలుగేళ్ల సోదరుడిని కూడా బంధించింది. ఇజ్రాయెల్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు వారిని అపహరించినట్లు హమాద్ వెల్లడించారు. అతడి వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ తీవ్రంగా స్పందించింది. 'ఎంతమంది బందీలు సజీవంగా ఉన్నారో తనకు తెలీదని హమాస్ చెప్తోంది. ఇజ్రాయెల్ ప్రజలు ప్రాణాలకు విలువ ఇస్తారు. హమాస్ మరణాన్ని కోరుకుంటోంది' అని ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఇజ్రాయెల్ హమాస్ చెరలో ఉన్న బందీల లెక్కను ఇజ్రాయెల్ వెల్లడించింది. 137 మంది బందీలను తన చెరలో ఉంచి హమాస్ మళ్లీ యుద్ధాన్ని ప్రారంభించింది. వారిలో 126 ఇజ్రాయెల్ దేశీయులు, 11 మంది విదేశీయులు ఉన్నారు. అందులో బిబాస్ సోదరులు కూడా ఉన్నారు. ఇజ్రాయెల్ సైన్యం తీసుకువచ్చిన ఒత్తిడితో 110 మంది బందీలు విడుదలయ్యారు. అలాగే హత్యకు గురైన ఇద్దరి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాం' అని తెలిపింది.

## ఇటలీలో మళ్లీ పెల్లిన మౌంట్ ఎట్నా అగ్నిపర్వతం

యూరప్‌లోని అతి ఎత్తైన అగ్నిపర్వతాల్లో ఒకటైనా 'మౌంట్ ఎట్నా' శుక్రవారం ఉదయం బద్దలైన దృశ్యాలు.
ఈ పర్యతం ఎత్తు దాదాపు 11 వేల అడుగులు.



# ఫిలిప్పీన్స్‌లో 7.5 తీవ్రతతో భారీ భూకంపం

## సునామీ హెచ్చరికలు జారీ..


- మరో మూడు దేశాల్లో భూకంపం -

ఫిలిప్పీన్స్, బంగ్లాదేశ్, ఇండోనేషియా, డొమినికన్ రిపబ్లిక్ దేశాల్లో శనివారం భారీ భూకంపం సంభవించింది. ఫిలిప్పీన్స్‌లోని మిందానో దీవిని భారీ భూకంపం వణికించింది. రిక్టరు స్కేలుపై దీని తీవ్రత 7.5గా నమోదైంది. సముద్ర మట్టానికి 63 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు యూరోపియన్ మెడిటేరియన్ సెస్మోలాజికల్ సెంటర్ వెల్లడించింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో సునామీ సంభవించే అవకాశముందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అమెరికా సునామీ హెచ్చరిక వ్యవస్థ హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలంతా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని కోరింది.

బంగ్లాదేశ్‌లో 5.6 తీవ్రతతో ఉదయం 9:35 గంటలకు ఢాకా సహా దేశంలోని వివిధ ప్రాంతాల్లో భూకంపం సంభవించిందని బంగ్లాదేశ్ వాతావరణ శాఖకు చెందిన యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది.

ఇండోనేషియాలోని తూర్పు ప్రావిన్స్‌లోని మలుకులో 5.7 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు జియోఫిజిక్స్ ఏజెన్సీ తెలిపింది.

డొమినికన్ రిపబ్లిక్ ప్రాంతంలో 07:05 సమయంలో 5.4 తీవ్రతతో భూకంపం సంభవించిందని జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ తెలిపింది.


మా కార్యకర్తలను
ఇబ్బంది పెట్టిన వారి చిట్టా
ఈ రెడ్ బుక్ లో రాసుకున్న..
వడ్డీతో సహా తిరిగిస్తా..
iTDP
యువ
గళం